




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 21 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 146 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 21 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 146 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి



# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

**హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు**
**అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల**
**మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం**
**మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం**
**ఇంటిగ్రేటెడ్ రిజస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్**

హైదరాబాద్,ఆగస్ట్20 : రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా






## గిరిజన తండాల్లో రోడ్లు, మౌళిక వసతులకు పెద్దపీట

**గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల కు ప్రతిపాదనలు**
**ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి**
**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి**





**హైదరాబాద్,ఆగష్టు20:** రాష్ట్రంలో అన్ని గిరిజన తాండాలు, గుడాలల్లో రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు అభివృద్ధికై- రాష్ట్ర గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల రూపాయాలను ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయండం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ-, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు సచివాలయంలో విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన తాండాలను, గుడాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసెందుకు ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ శాఖల అభివృద్ధికై- కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కూడా ప్రత్యేక దృష్టిసారించి రాబట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే తాను కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఢిల్లీలో పలుమార్లు కలసి నిధులను విడుదల చేయాలని కోరడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలో నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో హాస్టల్ లలో అల్యూమినియం వంట పాత్రలు వాడకం వలన పలు సమస్యలు వచ్చేవని, వీటి స్థానంలో స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా, మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేసి బోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఃక్ష, ఃఉక్ష, ఉఃఐక్ష ఇతర శాఖల అధికారులతో తప్పనిసరిగా

## కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ

**సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తివేత**
**భద్రాచలం వద్ద ఒకటో నంబర్ హెచ్చరిక**

**హైదరాబాద్,ఆగష్టు20** భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలక జలకళ వచ్చింది. దాదాపుగా అన్ని జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గోదావరిలకు వకదపోటు వస్తోంది శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు 26 గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం కూడా ఇదే మొదటిసారి. గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థం 312.0450 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 294.8580 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు- తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది.



## సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

**త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం**
**మంత్రి పొంగులేటి వెల్లడి**



**హైదరాబాద్,ఆగష్టు20:** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు



## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

**50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**
**ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,ఆగస్ట్20:** రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా



# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు.

కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ

ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# రాజీవ్‌కు సీఎం తదితరుల నివాళి

హైదరాబాద్,ఆగస్టు20:మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-oదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ

ఉదయం 8 గంటలకు గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద పెరగడంతో భద్రాచలం కల్యాణకట్ట వరకు నీరు వచ్చి చేరింది. నీటిలోకి ఎవరూ వెళ్లకుండా గజ ఈతగాళ్లు, లాంచీలను ఏర్పాటు- చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది. భారీ వర్షాలతోపాటు- ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో కాళేశ్వరం పుష్కర ఘాట్ల వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం 12.41 మీటర్లకు చేరుకుంది. మరోవైపు పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు- చేసిన జ్ఞానదీపాలు.. కొంతవరకు నీటిలో మునిగి బాహుబలి సినిమాలోని దృశ్యాన్ని తలపిస్తున్నాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

# త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

## నకిలీ మందుల అమ్మకాలపై కఠిన చర్యలు

## వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్,ఆగస్టు20: త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ- అధికారులతో ఇవా(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024 – 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రెస్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని,

నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థలపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం (కుష ఞాషశశస షశషా) మెడిసిన్లుగా తేలాయని, సంబంధిత సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు.

సుమారు 700 కేసులు బుక్ చేశామని, ప్రతి కేసులోనూ దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకదారులపై కఠినంగా వ్యవహారించాలని నిర్ధేశిరచారు. మెడిసిన్ అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ఎలాంటి ఉపేక్ష పనికిరాదని హెచ్చరించారు. పదే పదే నిబంధనలు ఉల్లఘింస్తున్న సంస్థలను చట్టప్రకారం పర్మినెంట్‌గా మూసివేయాలని ఆదేశించారు



నకిలీ, నిషేధిత మందుల తయారీ, అమ్మకం దారులపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్ధేశర చేశారు. మెడిసిన్‌ను ఆహార పదార్థాలుగా చూపిస్తూ, వాటి తయారీ, అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ధేశిరచారు. యాంటిబయాటిక్ రెసిస్టెన్స్ అనేది పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని, నిబంధనలు ఉల్లంఘించి యాంటిబయాటిక్స్ అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు ప్రేరేపిత మెడిసిన్ అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ డీజీని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. డ్రగ్ -టె-స్టింగ్ ల్యాబ్ అప్‌గ్రేడేషన్ పనుల్లో వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మందులు, క్వాలిటీ- ఫుడ్ అందించే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహారిస్తోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.

# తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

హైదరాబాద్,ఆగస్టు20: తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు అబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు- పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకుకి కి సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎ-క్సై-÷-సజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

# తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం

## కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా

## బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు

న్యూఢిల్లీ,ఆగస్టు20:తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా..

కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెరెస్టయి వరుసగా 30 రోజుల పాటు- జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

# హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

## ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ

## సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు

హైదరాబాద్,ఆగస్టు20: హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగుచూసింది.

మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు- అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయమాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ -టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు- చేసినట్లు- దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు- అధికారులు గుర్తించారు. ఏవి సొల్యూషన్స్, శ్రీనివాస అనల్టిక్, ట్రేడ్బుల్ -టె-క్నాలజీ, ఐఐటి క్యాపిటల్ -టె-క్నాలజీ పేర్లతో డబ్బులు వసూలు చేసినట్లు- సమాచారం. ఈ సంస్థలు తమను ఇఊఞూ, ఊఞూఇఐ లో నమోదు అయిన కంపెనీలుగా ప్రచారం చేసుకొని ప్రజలను నమ్మించారు. కానీ వాస్తవానికి పెట్టు-బడులు అన్నీ మోసపూరిత పథకాలే. పలు రాష్ట్రాల్లో కూడా ఈ కంపెనీలు ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు- తెలుస్తోంది.

# పోలీసుల అదుపులో మావోయిస్ట్ నేతలు

హైదరాబాద్,ఆగస్టు20: తెలంగాణ రాష్ట్ర పోలీసులు మావోయిస్టులకు గట్టి షాక్ ఇచ్చారు. మావోయిస్టు ఉద్యమంలో కీలక స్థానంలో ఉన్న ఇద్దరు ముఖ్య వ్యక్తులు తాజాగా పోలీసుల వలలో చిక్కారు. అందులో రాష్ట్ర కమిటీ- సభ్యురాలు సునీత ఒకరు. ఆమె మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యుడు సుధాకర్ భార్యగా గుర్తించారు. సుదీర్ఘకాలంగా అజ్ఞాతంలో ఉంటూ పార్టీ కార్యక్రమాలను నడిపిస్తున్న సునీత అరెస్టు మావోయిస్టు నేతృత్వానికి పెద్ద దెబ్బగా పోలీసులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా మరో మావోయిస్టు నాయకుడు చెన్నూరి హరీష్ కూడా స్వచ్ఛందంగా లొంగిపోయాడు. మావోయిస్టు కదలికలు ఎక్కువగా ఉన్న తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో ఈ పరిణామం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. ఆయన లొంగిపోవడమే కాకుండా, ఇప్పటి వరకు మావోయిస్టుల కార్యకలాపాలపై తనకు తెలిసిన విషయాలను అధికారులకు వెల్లడిస్తున్నట్లు- సమాచారం. ఇక ఈ తాజా పరిణామాలు మావోయిస్టుల భవిష్యత్ వ్యూహాలకు గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు బలగాలను సమీకరించే ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, అగ్రనేతల అరెస్టులు, లొంగిపోవడం వారిలో ఆందోళనను పెంచుతున్నట్లు- ఇం-టె-లిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర పోలీసులు ఇప్పటికే మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లను మరింత వేగవంతం చేశారు. అడవీ ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్లను కట్టు-దిట్టం చేస్తూ, భూగర్భంలో దాక్కున్న ఇతర నేతలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో సునీత అరెస్టు, హరీష్ లొంగిపోవడం మావోయిస్టు కదలికలను బలహీనపరిచే అవకాశం ఉందని అధికారులు విశ్వసిస్తున్నారు.

# రామంతాపూర్ ఘటనపై హైకోర్టు సీరియస్

## బాధ్యత లేదన్నట్లుగా తప్పించుకుంటే ఎలా

## భారతీ ఎయిర్‌టెల్ పిటిషన్‌పై విచారణ

హైదరాబాద్,ఆగస్టు20:రామంతపూర్ గోఖలే నగర్ మృతుల కేసులో హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యులేనని వ్యాఖ్యానించింది. ఎయిర్టెల్ పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక విచారణ చేపట్టారు. కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని జస్టిస్ నగేష్ భీమపాక ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీహెచ్‌ఎంసీ, సర్వీస్ ప్రొవైడర్లు ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా? ఈ దుర్ఘటనకు అందరూ బాధ్యులే. మనుషులంటే కాస్త దయ చూపాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపు అంశంపై భారతి ఎయిర్టెల్ తెలంగాణ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో భారతీ ఎయిర్-టె-ల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విద్యుత్ స్తంభాలను వినియోగించుకుంటు-న్నందుకు డబ్బు చెల్లిస్తున్నామని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి నోటీ-సులు ఇవ్వకుండా కేబుళ్లు కట్ చేస్తున్నారని.. ఇంటర్‌నెట్ అంతరాయంతో పలుచోట్ల సేవలు నిలిచిపోయాయని చెప్పారు. ప్రజల ప్రాణాలే పోతుంటే ఇంటర్‌నెట్ సేవలు ఎందుకని టీ-జీఎస్పీడీసీఎల్ తరఫు న్యాయవాది అన్నారు. స్తంభానికి పరిమితికి మించి కేబుళ్లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల తొలగింపుపై టీ-జీఎస్పీడీసీఎల్, జీహెచ్‌ఎంసీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు కేబుళ్లు తొలగించవద్దని ఆదేశించింది.

# జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

## నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం

**హైదరాబాద్,ఆగస్టు20:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

# గిరిజన తండాల్లో రోడ్లు, మౌళిక వసతులకు పెద్దపీట

వసతి గృహాలను సందర్శించి ఎక్కడా సమస్య రాకుండా చూసెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వసతి గృహాలలో కామన్ డైట్ ను అమలు చేస్తున్నట్లు-, అందుకు అవసరమైన కూరగాయలు, గుడ్లు, చికెన్ ఇతర వస్తువుల కోనుగోలు జిల్లా స్థాయిలో టెండర్ల ద్వారా పారదర్శకంగా కోనుగోలు చేసెందుకు ఏర్పాట్లు- చేస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందేచేస్తున్న నెలకు రూ.300 పించన్ ను 3000 రూపాయాలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో సాంఘిక సంక్షేమ, గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని పాల్గొన్నారు.

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

న్యూఢిల్లీ,ఆగస్ట్20: జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్‌ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్‌ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# పలు ఎరువుల దుకాణాలు తనిఖీ.



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 20/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మండలం తాల్లపూసపల్లి గ్రామంలో ఎరువుల దుకాణాన్ని మండల ప్రత్యేక అధికారి, డిస్టిక్ రూరల్ డెవలప్మెంట్ అధికారి మధుసూదన్ రాజు మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తో కలిసి ఎరువుల దుకాణాలలో గల యూరియా నిలువలను తనిఖీ చేయడం జరిగింది.వారు స్టాక్ రిజిస్టర్,బ్యాలెన్స్,పి ఓ ఎస్ మిషన్ బాలన్స్,గోడం బ్యాలెన్స్,స్టాక్ బోర్డు వివరాలు ఇన్వైస్లను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల నిలువలను ఉంచుకొని డీలర్లు ఎవరైనా యూరియా రైతులకు సరఫరా చేయకపోయినా, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.రైతులకు పిఓఎస్ మిషను మరియు ఆధార్ కార్డు,పట్టాదారు పాసు బుక్ జీరా క్సు ద్వారా మాత్రమే యూరియాను,ఇతర ఎరువులను సప్లై చేయాలని వారు కోరారు.నియమ నిబంధనలు అతిక్రమించిన ఎరువుల డీలర్ల పై నిత్యవసరం వస్తువుల చట్టం 1955 మరియు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు సూచించారు ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్కులు,ఇన్వైస్లు,స్టాక్ బోర్డులు అప్డేట్ చేయాలని వారు సూచించారు.నానో యూరియా మీద రైతులకు అవగాహన కలిగిచినారు. పైపాడుగా పిచికారి చేసి వివిధ పంటలలో మంచి పంట దిగుబడులను పొందాలని వారు సూచించారు. దఫా ల వారీగా యూరియా వస్తున్నందున రైతులు ఎవరూ అధైర్య పడొద్దని వారు సూచించారు.ఈకార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యూరియా కొరత..కేంద్రానిదే బాధ్యత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -20(అక్షరం న్యూస్ )**

కావాల్సిన దానికంటే తక్కువ ఉత్పత్తి కావడం తో యూరియా కొరత ఏర్పడిందని దానికి కేంద్రానిదే బాధ్యత అని. బీజేపీ బీ ఆర్ ఎస్ పార్టీలు ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వం పైన కుట్రలు చేస్తున్నారు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ శ్రేణులతో కలసి పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి ఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు. లు రాష్ట్ర ము లో వరి సాగు పెరిగిందని దానికి అనుగుణంగా యూరియా సరఫరా చేయాలని గతం లోనే కేంద్ర మంత్రి జెపి నడ్డ, పి ఎం నరేంద్ర మోదీ లకు విన్నవించిన యూరియా అందించడం లో కేంద్రం విఫలం అయ్యిందాన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూగత బి ఆర్ ఎస్ రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన కొత్త రేషన్ కార్డులు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు,రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణి రైతు బీమా రైతు భరోసా లాంటి గొప్ప కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు.బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. యూరియా ఇవ్వకుండా మళ్లీ రోడ్లపైకి వచ్చి ధర్నా చేస్తున్న వారిని ప్రశ్నించండి అని రైతులకు పిలపునిచ్చారుఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ తలారి రాణి నర్సింలు వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేతలు యువజన కాంగ్రెస్ నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దోమల నివారణకు చర్యలు ఉధృతం చేయాలి

**-జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమం**

**-ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించాలి**

**- జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి**

**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 20 అక్షరం న్యూస్**





వరల్డ్ మస్కిటో డే సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ లో దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రదర్శన మరియు పబ్లిక్ టాక్ ను వైద్య ఆరోగ్యశాఖ కీటక జనిత వ్యాధుల నివారణ విభాగం ద్వారా నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి అన్నారు దోమలు కుట్టడం వల్ల మలేరియా డెంగ్యూ చికున్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని దోమల నివారణకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ దోమల నివారణ చర్యలను ఉధృతం చేయాలనే ఈ సంవత్సరం ముందుకు పోవాలని అన్నారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ దోమలు పెరగకుండా మరియు కుట్టకుండా వ్యక్తిగతంగా మరియు సమాజపరంగా చర్యలు తీసుకోవాలని తద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చు అని అన్నారు వ్యక్తిగత జాగ్రత్తలు దోమలు కుట్టకుండా శరీర భాగాలను పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను వాడాలని ఇంటి కిటికీలకు ద్వారాలకు దోమతెరలను మెష్ వాడాలని సాయంత్రం వేళలో కిటికీలను మరియు తలుపులను మూసి ఉంచాలన్నారు మస్కిటో కాయిల్స్ మస్కటో రిఫలెంట్స్ వాడాలని

సమాజపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి ముఖ్యంగా కొబ్బరి చిప్పలు ఖాళీ టైర్లు సీసాలు రోల్లు మొదలగువు వాటిలలో నీళ్లు నిలుస్తాయి కావున అటువంటి వాటిని ఆరు బయట ఉంచకూడదని కూలర్లోని నీటిలను ప్రతిరోజు తొలగించాలని వారంకు ఒకసారి నీటిని నిల్వ వుంచుకునే డ్రమ్ములు ట్యాంక్ లు ఖాళీ చేసి డ్రై డే పాటించాలని నీటి గుంటలు ఉండకుండా పూడ్చి వేయాలన్నారు పూడ్చలేని నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ వేయాలని నీటి గుంటలను గుర్తించి పూడ్చి వేయడం ఆయిల్ బాల్స్ వేయడం లేదా పనికి రాని ఆయిల్ చల్లడం అందులో ముంచిన గుడ్డ లను బాల్స్ లా చేసి వేయాలని ప్రజలు వ్యక్తిగత దోమల నివారణ చర్యలు చేపడుతూ జ్వరం వచ్చిన యెడల వారి సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రుల యందు సంప్రదించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. శ్రీరాములు దోమల నివారణ చర్యలను వివరించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉమామహేశ్వర్ సబ్ యూనిట్ ఆఫీసర్లు రవీందర్ అంజయ్య మరి ఇతర వైద్య సిబ్బంది రాజబాబు అఫ్రోజ్ రాకేష్ మొదలగువారు పాల్గొన్నారు

# ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ మహేష్ బి.గితే

**గణేష్ చవితి సందర్భంగా నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు.**

**వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలి**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-20(అక్షరం న్యూస్)**

వినాయక చవితి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు




బుధవారం రోజు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని,పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని ఆదేశించారు.గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారు రూపొందించిన సంబంధిత పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవలని సూచించారు.గణేష్ చవితి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,డి.జే యజనులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.

వర్షాలు దృశ్య అప్రమత్తంగా ఉండాలి

వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు.వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని,ప్రజలు కూడా వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.అంతకుముందు గంబీరావుపేట,లింగన్నపేట గ్రామాల మధ్య వరద ప్రవాహం ఎక్కువ ఉండి రాకపోకలకు ఇబ్బంది తలెత్తగా స్థానిక ఎస్.ఐ రమాకాంత్ తో కలసి పరిశీలించి అటు వైపు ఎవరు పోకుండా ఇరువైపులా బారికేడ్లు, సూచిక బొడ్లు ఏర్పాటు చేయాలని,అవసరం మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఎస్పీ వెంట ఎస్.ఐ గణేష్ ,సిబ్బంది ఉన్నారు.

# వైభవంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 20:**

అభయాంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవ వేడుకలను మండల కేంద్రంలో బు దవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి విగ్రహ దాతలు బచ్చు చిరంజీవి-బాలేశ్వరి, బచ్చు శ్రీధర్-ప్రియాంక దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి , బొల్లం అజయ్మణికంఠ, బాషుమియా, కోళ్ల రవి. పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బొంతల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ %-% "డిజిటల్ ఇండియా ఆర్కిటెక్ట్ అయిన రాజీవ్ గాంధీ, ఐటీ, విద్య, పంచాయతీ రాజ్, ఎన్నికల రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి యువతకు స్ఫూర్తినిచ్చారు. ఓటు వయసు 18 సంవత్సరాలకు తగ్గించడం, నవోదయ విద్యాలయాలు, పంచాయతీ రాజ్ బలోపేతం, సాంకేతిక రంగ అభివృద్ధి వంటి అనేక సంస్కరణలు ఆయన చిరస్మరణీయ సేవలు" అని కొనియాడారు.కాంగ్రెస్ నేతలు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు ఆట వస్తువులు పలకల పంపిణీ.




**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 20/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం లయన్స్ క్లబ్ సభ్యులు మడిపెద్ది వెంకటేష్ జన్మదినము సందర్భంగా స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు రూ 5000 రూపాయల విలువ గల ఆట వస్తువులు పలకలు పంపిణీ చేయడం జరిగినది.అనంతరం కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది వెంకటేష్ మాట్లాడుతూ ఈ పిల్లల మధ్య నా జన్మ దినము జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్,పాస్ట్ జెర్సీ ఎర్నం శ్రీరాములు,పాస్ట్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్,ఫాస్ట్ సెక్రెటరీ లక్కాకుల సత్యనారాయణ, నల్ల కిరణ్, మంచన ప్రసాద్,డాక్టర్ మిశ్రా,టీచర్ రాణి ,ఆయా అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదయువకుడికి పిహెచ్ డి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 20:**

బాల్యం నుండి పేదరికం అనుభవిస్తూ..పట్టుదలతో ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొంటు ఉన్నత విద్యనభ్యసించిన మండలంలోని కుర్చపల్లి గ్రామం వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన తోకల వెంకటయ్య-సరోజన దంపతుల కుమారుడు విజయ్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ శర్మ చేతుల మీదుగా మంగళవారం వాణిజ్య శాస్త్రంలో పిహెచ్ఎ పట్టాను తీసుకున్నాడు. విజయ్ కుమార్ పట్టుదలతో చదివి యూజీసీ-నెట్(జేఆర్ఎఫ్)తో పాటు టీఎస్-సెట్ అర్హత సాదించాడు. తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి ఎం.కాం. ఎంబీఏ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగంలో పార్టమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్గా పని చేసు న్నాడు. విజయ్ కుమార్ పిహెచ్ పట్టా పొందడం పట్ల గ్రామస్థులు హరంతో పాటు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## యూరియా పంపిణీ చేయడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 20:

రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూరి. గా విఫలమయ్యాయని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. రైతులకు యూరియా పంపిణీ చేయ లేదని సిపిఎం నాయకులు మండల కేంద్రంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొదల నాగరాజు, కడారి అంజనేయులు, అరూరి యాదగిరి, లవకుమార్, మల్లేష్, దేవేందర్, వెంకటయ్య, రాములు తదితర లు పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ యాజమాన్యంపై కఠిన చర్యలు తప్పవు

## -మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్





**కరీంనగర్ /జమ్మికుంట/ఆగస్టు 20/అక్షరం న్యూస్ :**
జమ్మికుంట పట్టణంలో ప్రజలకు అనువుగా ఉండేందుకు మున్సిపాలిటీ పరిధిలో వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకున్నారని, నాణ్యత ప్రమాణాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జయశ్రీ వాటర్ ప్లాంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన తాగు నీరు అందించాలని ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లోని క్యాన్లు 90రోజులకు ఒకసారి మార్చాలని, నీటిలో ఎంత శాతం క్లోరిన్ కలపాలో కూడా తెలియని షాప్ లోని వర్కర్లను షాప్ లలో ఉంచుతున్నారని, క్యాన్ లో పురుగులు ఉంటున్నాయని కమిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చి రోగాలను తెచ్చుకుంటున్నామని, ఇటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీ పరిధిలో 25 వాటర్ ప్లాంట్ లు ఉన్నాయని, వాటిని తనిఖీ చేస్తామని ఆయన అన్నారు. షాప్ లైసెన్స్ ల గడువు ముగిసిన రెన్యువల్ చేసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. కొన్ని ప్లాంట్ లలో క్లోరిన్ కు బదులుగా బ్లీచింగ్ కలుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలంలో ప్రజలు ఎల్లప్పుడూ మిషన్ భగీరథ నీటిని కానీ, ప్లాంట్ లో కొన్న నీటిని కానీ కాచి చల్లార్చి తాగాలన్నారు. ప్రజలు తాగే ప్రతి నీటిని కాచి చల్లార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణమే వాటర్ ప్లాంట్ లైసెన్స్ రెన్యువల్ చేసుకొని వారు చేసుకోవాలని, బి.ఎస్.ఐ. సర్టిఫై ఉన్న క్లోరిన్ నే కలపాలన్నారు. తొందర్లోనే అన్ని షాపులు తనిఖీలు చేస్తామని, ప్రజలకు హాని కలిగించే వాటర్ ప్లాంట్ ను సీజ్ చేస్తామని, షాప్ లోని వర్కర్ లకు కానీ, యజమానులకు కానీ క్లోరిన్ ఎంత మేరకు కలపాలో తెలిసి ఉండాలన్నారు. అనంతరం గణేష్ హోల్ సేల్ షాపును తనకి నిర్వహించారు. అందులో అమ్మే పలు వస్తువుల గడువు కాలం పరిశీలించి, బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడంపై ఫైన్ వేశారు. పట్టణంలో బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, ప్రజలు జమ్మికుంటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ గా తీర్చి దిద్దడంలో సహకరించాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్ లు మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానేత రాజీవ్ గాంధీ.

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి
### ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 8వ జయంతి వేడుకలు

**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 20/అక్షరం న్యూస్:**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశిని కోటి .సుంకరి రమేష్ . పొనగంటి మల్లయ్య లు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాల్ను మహానేత రాజీవ్ గాంధీ అన్నారు. ప్రధానమంత్రి ఉన్నప్పుడు కమ్యూనికేషన్ రంగంలో సాంకేతిక రంగంలో మన దేశానికి విదేశీ పెట్టుబడులు లాంటి అనేకమైన సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధి దేశ పురోగతిని చక్కదిద్దారు 21 సంవత్సరం ఉండబడిన ఓటు హక్కును 18 సంవత్సరాలకే కుదించారు అని అన్నారు. భారతదేశం కోసం అనేకమైన కార్యక్రమాలు నిర్వహించారు చివరికి దేశం కోసమే ప్రాణాలర్పించారు. అలాంటి గొప్ప కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం వారి యొక్కక తల్లి ఇందిరా గాంధీ కూడా దేశం కోసం ప్రాణాలు అర్పించాలని గుర్తు చేశారు. 2004-2009లో దేశ ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీకి అవకాశం వచ్చిన పదవులు ముఖ్యం కాదు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ బాగుండాలని ఒక ఆర్థికవేత అయినా మన్మోహన్ సింగ్ ని రెండుసార్లు ప్రధానమంత్రిని చేసి దేశా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారు. ఇలాంటి కుటుంబం కోసం వారి ఆశయాలను వారి ఆశ సాధనల కోసం మనందరం



కలిసికట్టుగా కాంగ్రెస్ యువ నాయకులు సైనికులుగా పనిచేసి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూప శ్రీహరి, శ్రీపతి నరేష్, దిడ్డి రాము, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు, సూర్య ,కాంగ్రెస్ నాయకులు పార్లపల్లి నాగరాజ్, ముద్దమల్ల రవి, పంజాల అనిల్ , ఎండి సలీం పాషా, పిడుగు భాగ్యలక్ష్మి, కుదాడితిరుపతి, మర్రి రామ్ రెడ్డి, అశోక్, భాస్కర్, ప్రవీణ్, తిరుపతి,శ్రీనివాస్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 20:**
మండలంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ ఆధ్వర్యం లో బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయచైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్చందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ మ ణికంఠ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, ఎండి. బాషమియా, కడారి రవి, పేర్నె రవి. ఇబ్రహీం పాష,నరేష్. అంజనేయులు, బుచ్చయ్య. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండల కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షులుగా రడం వెంకన్న.

### ౨ప్రధాన కార్యదర్శిగా మోడెం రవీందర్ గౌడ్

**మహబూబాబాద్ /కేసముద్రం/ఆగస్టు 20/అక్షరం న్యూస్ :-**
కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం కేసముద్రం మండల సభ్యులు సంఘం యొక్క 18వ, వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించుకున్నారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా రడం వెంకన్న ( మాజీ సర్పంచ్)ని సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా మోడెం రవీందర్ గౌడ్ ను ,బండారు విజేందర్ ను కోశాధికారి గా, ఉపాధ్యక్షులుగా పెద్దగాని రాము,చీకటి వెంకట్రాం నరసయ్య,మాచర్ల నవీన్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు కన్నె యాకయ్య గౌడ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, చిర్రా ఏకాంతం గౌడ్, బండారి దయాకర్ గౌడ్, కౌండిన్య గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఓదెల ప్రభుత్వ ఆస్పత్రి ఫార్మసిసీ సస్పెండ్ చేసిన కలెక్టర్



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 20(అక్షరం న్యూస్ )**
ఓదెల ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రంలో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్న కె రవీందర్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలు జారి చేశారు స్థానిక వివరాలకు వెళ్తే తరచుగా గృహహింసకు పాల్పడుతూ భార్యా పిల్లల బాగోగులు చూసుకోవడం లేదని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకుభార్యా పిల్లలను పట్టించుకోకుండా కుటుంబ పోషణను నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆయన భార్య జిల్లా కలెక్టర్ ని కలిసి ఆవేదన వ్యక్తం చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు స్థానిక సఖి కేంద్రం సిబ్బంది భార్యాభర్తల ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రయత్నించగా, కె రవీందర్ సహకరించలేదు. గృహహింస నిరోధక చట్టం ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ నోటీసులు జారీ చేసినప్పటికీ రవీందర్ కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. ఇట్టి విషయం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు నివేదించడంతో ప్రభుత్వ ఉద్యోగుల పరివర్తన నియమావళి ప్రకారం కె రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన

**కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 20/అక్షరం న్యూస్:**
హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే సందర్శించారు. ఈ సందర్భంగా వారు కళాశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మైనర్ రిపేర్ వర్క్ లకు చెందిన పనులను పరిశీలించారు. కళాశాల విద్యార్థులకు సమావేశ మందిరము, ఇతరత్రా పనులు గ్రిల్స్, మెట్లు, ఫ్యాన్లు, కరెంటు నకు సంబంధించినవి అవసరాల నిమిత్తం కళాశాలకు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయరావు అడిషనల్ కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు మీటింగ్ హాల్ లేనందున ఆడిటోరియం ఆవశ్యకత వివరించారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులకు స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఐడి కార్డ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి పాఠాలు నేర్చుకొని ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచించారు. కళాశాల ఆవరణలో మున్సిపల్ కమిషనర్ శ్రీ సమ్మయ్య ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను, చెత్తా చెదారము లను తొలగించి సుమారు 250 మొక్కలు నాటారు. అనంతరం
అడిషనల్ కలెక్టర్జ్ మున్సిపల్ కమిషనర్ ని శాలువాతో కళాశాల ప్రిన్సిపాల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. ఆంజనేయరావు, లెక్చరర్లు కే సుగుణ, ప్రసాద్, జీ తులసీదాస్, కె.వి వాసుదేవరావు, కే మురళీమోహన్, జై విజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సుహాసిని, లైబ్రేరియన్ రాజేశం, వెంకటరమణ, రాజేందర్, రహీముద్దీన్ పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
-ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి
- ఆరోగ్యశ్రీ, సీఎం రిలిఫ్ ఫండ్‌లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
-ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ%అ% నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
-హెచ్.ఎం.ఎస్, వైద్య ఖర్చుల నియంత్రణ, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర యాక్ట్ లపై ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం , ఆగస్టు 20 (అక్షరం న్యూస్ )**
ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు- చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం.ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ, పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపీ యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై -ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. మన వాహనాలకు ఏ విధంగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకుంటామో, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
ప్రైవేటు- ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు.ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు. నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఒకే చికిత్సకు సీఎం రిలిఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్ధతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ- సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు. హైదరాబాద్ కేసులో -టె-స్ట్ ట్యూబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటు-వంటివి నివారించేందుకు మనం నిబంధనలు పాటించాలని అన్నారు. ఫర్టిలిటి సెంటర్, ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హోమ్, డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉన్నారా వంటి అంశాలు పరిశీలన చాలా అవసరమని అన్నారు.
ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో ఓల్డ్ సిటీ-లో అగ్ని ప్రమాదం కారణంగా ఒక ఇంట్లో మూడు తరాలకు చెందిన ప్రజలు మరణించారని, ఫైర్ సేఫ్టీ%అ% నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటు-వంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు, టీ-బీ నియంత్రణలో ప్రైవేటు- ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రులు తమ సహకారం అందించాలని అన్నారు.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఐ.ఎం.ఏ. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీ లలో అమలు అయ్యేలా చూడాలని అన్నారు. చిన్న ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ%అ% అంశంలో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. అనంతరం ప్రైవేటు- ఆస్పత్రుల నిర్వహణ పట్ల ప్రైవేట్ వైద్యులు అందించిన సూచనలు, సలహాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకట రమణ, డిప్యూటీ- డిఎంహెచ్ఓ., స్టేట్ టి.ఓ.టి.లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలాజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిపిఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలి...

- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి
-భూముల సర్వే పూర్తి చేసి భూ సేకరణ నోటిఫికేషన్ జారీ
-నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం , ఆగస్టు 20 (అక్షరం న్యూస్ )**
నీటిపారుదల ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి నీటి పారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకంలో వివిధ ప్యాకేజీలలో మొత్తం 3778 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1964 ఎకరాల భూ సేకరణ పూర్తి చేశామని, మరో 1814 ఎకరాల భూ సేకరణ పెండింగ్ ఉందని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకంలో ప్యాకేజి 14, 15 లోని పెండింగ్ భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్యాకేజీ 13 సంబంధించి 167 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేశామని, సంబంధిత రైతులతో చర్చలు జరిపి సజావుగా జరిగేలా చూడాలని అన్నారు.ప్యాకేజీ 6 లో 667 ఎకరాల భూమి, ప్యాకేజీ 2 లోని 510 ఎకరాల భూమి ఎంజాయ్ మెంట్ సర్వే, మార్కింగ్ సమాంతరంగా జరగాలని, వీటిని నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసేందుకు -టైం లైన్ పెట్టు-కొని పని చేయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం భూ సేకరణ పూర్తి చేయాలని, ఎంజాయ్ మెంట్ సర్వే, పబ్లిక్ నోటిఫికేషన్ జారీ, అవార్డు జారీ, భూముల బదలాయింపుకు నిర్దిష్ట గడువు పెట్టు-కోవాలని అన్నారు.ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ- కలెక్టర్ ఎం. రాజేశ్వరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ల్యాండ్ అక్విజిషన్ కలెక్టరేట్ సూపరిం-టె-ండెంట్ షాజియా సుల్తానా, ఇరిగేషన్ అధికారులు,ఈఈ బి.అర్జున్ డిప్యూటీ- ఈఈ కోటేశ్వర్ రావు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సర్వీస్ పాయింట్ ప్రారంభం







మహబూబాబాద్ /కేసముద్రం ఆగస్టు 20/అక్షరం న్యూస్ :-

కేసముద్రం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ భవనం పైన గల మొదటి అంతస్తులో టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఆఫీస్ ఘనంగా బుధవారం ప్రారంభోత్సవం జరిగింది.దీనికి ముఖ్య అతిధులుగా టాటా వరంగల్ బ్రాంచ్ మేనేజర్ కే.లక్ష్మణ్,సీబీఏ జి. వీరేశం, కేసముద్రం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,గోపా అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,రావుల మురళి,అంబటి మహేందర్ రెడ్డి,మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి చందా గోపి,బాలు నాయక్,సుధాకర్,జాఫర్, తుంపిల్ల వెంకన్న,వీరన్న, ఉపేందర్, టాటా ఎస్పిఏ, సత్యం, నగేష్,కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ అనంతరం టాటా లైఫ్ ఇన్స్యూరెన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి మేనేజర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జీవిత భీమా అనేది తప్పని సరిగా కల్పించాలనే సంకల్పం తో టాటా ఆఫీస్ ప్రారంభించటం చేయడం జరిగినది.అలాగే సీనియర్ లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్లానర్ డాక్టర్ మోహన్ నాయక్, వనిత మాట్లాడుతూ కేసముద్రం మండల ప్రజలు, పట్టణ వాస్తవ్యులు అందరూ కూడా ఈ సర్వీసు పాయింట్ ను వినియోగించుకోవాలని తెలియజేశారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 20 అక్షరం న్యూస్:**

రాజీవ్ గాంధీ 81 వ జయంతిన పురస్కరించుకొని బుధవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ లో మండల కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక సంస్కరణలుతీసుకొచ్చి దేశాన్ని అగ్ర పథంలో ఉండేలా చేసినమహనీయుడని కొనియాడారు. ఆయన నేటి తరానికిఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రొడ్డ బాపు, బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఖండే పోషం, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సి పి ఎస్ రద్దు కోరుతూ వాల్ పోస్టర్ విడుదల



**భద్రాచలం కొత్తగూడెం/చర్ల ఆగస్టు 20/అక్షరం న్యూస్/ó**

–సత్యనారాయణపురం జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల యందు పి ఆర్ టి య టి ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ ఎస్ ఎస్ రవికుమార్ జి పి ఎస్ రద్దు కోరుతూ ధర్నా వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. అనంతరం ఎస్ ఎస్ ఎస్ రవికుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలంటూ తలపెట్టిన ధర్నాకు సి పి ఎస్ ఉపాధ్యాయులు సంఘాలకు అతీతంగా జి పి ఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు కూడా పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో వాగ్దానం చేసిన విధంగా సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సాంబమూర్తి రామారావు సారయ్య వీరభద్రం వేణు శ్రీనివాస్ గురుమూర్తి మోహన్ నాగేశ్వరరావు పున్నం సావిత్రి జ్యోతి ఇందిరా పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపు -ప్రగతికి మలుపు. - పి విజయ్

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 20/అక్షరం న్యూస్ :-**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల యందు బుధవారం విద్యుత్ ప్రమాదాల నివారణ మరియు రక్షణ చర్యలు అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ ఆపరేషన్ డివిజనల్ ఇంజనీర్ పి విజయ్ మరియు సేఫ్టీ ఆఫీసర్ డివిజనల్ ఇంజనీర్ హీరాలాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హీరోలాల్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యం ద్వారానే జరుగుతాయని ప్రజలు జాగ్రత్తతో విద్యుత్ కి సంబంధించిన పరికరాలకు దూరంగా ఉండి,ఇంట్లో వాడే విద్యుత్ పరికరాలను నాణ్యమైనవి ఉపయోగిస్తే ప్రమాదాలను నివారించవచ్చున్నారు.ఈ సందర్భంగా డివిజన్ ఇంజనీర్ డి ఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదాలను నివారించేందుకు ఇండ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడుతున్నప్పుడు త్రీ పిన్ ప్లగ్ వాడాలని ప్రతి ఇంటికి ఎర్తింగ్ పైప్ అమర్చాలని బట్టలు వేలాడదీయుడకు జి ఐ వైర్ ఉపయోగించకూడదని వైరు తీగల జాయింట్ల వద్ద టేపు వేసి భద్రంగా అమర్చాలని చేపలను పట్టడానికి జంతువులను వేటాడుటకు కరెంటు తీగలు వాడకూడదని సెల్ ఫోన్స్ చార్జింగ్ పెట్టి మాట్లాడ కూడదని భద్రతపరమైన సూచన చేశారు.అదేవిధంగా ఒక యూనిట్ విద్యుత్తు తయారీకి 650గ్రాముల బొగ్గు అవసరమవుతుందని ఒక కేజీ కార్బన్ డయాక్సైడ్ విడుదలవుతుందని వీటిని నివారించుటకు విద్యుత్తును పొదుపు చేయాలని పేర్కొన్నారు.

విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు అని పిలుపునిచ్చారు.విద్యుత్తు ఎంత అవసరమైనదో అంత ప్రమాదకరమని,విద్యుత్ కి సంబంధించిన ప్రమాదకరమైన సమాచారాన్ని 1912 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫోన్ చేసి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో కేస ముద్రం మండల అసిస్టెంట్ ఇంజనీర్, కల్వల పాఠశాల పూర్వ విద్యార్థి కుదురుపాక రాజు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి,ఉపాధ్యాయ బృందం రాచకొండ ఏకాంబరం,తండా సదానందం,వేముల నాగేందర్, రాగి బిక్షపతి,మహంకాళ ఏకాంబరం,బాలషోరెడ్డి, రాజేంద్ర చారి,ఎండి జుబేర్ అలీ, కే రాములు, మార్గం శ్రీనివాస్, ఓడపల్లి రాము, ఆవుల లింగయ్య మరియు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రామ మందిర నిర్మాణానికి శ్రీకారం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 20 అక్షరం న్యూస్:**

కమాన్ పూర్ మండల కేంద్రంలో భవ్యమైన రామ మందిర నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. శిధిలమైన ఆంజనేయస్వామి దేవాలయం ను తొలగించి ఆస్థానంలో రామ మందిర నిర్మాణానికి శ్రీ హనుమాన్ సేవా సమితి సభ్యులు పూనుకున్నారు. హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారి వద్ద పూజలు నిర్వహించి స్వామివారిని తాత్కాలికంగా పక్కకు పెట్టడం జరిగింది. దాతల సహాయ సహకారాలతో మళ్లీ నూతన శ్రీరామ మందిర నిర్మాణం జరగనుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్ ఆచార్యుల చేతుల మీదుగా ఉదయం జరిగింది. ఉదయం 6 గంటలకు పెద్ద ఎత్తున పూజా పునస్కారాలు చేసి స్వామివారిని ఆయన స్థలం నుండి పక్కకు పెట్టడం జరిగింది. శిథిలమైన గుడి స్థానంలో నూతన గుడి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి భక్తులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి జంగేపల్లి అజయ్ దేవనూరి చంద్రమౌళి చెన్నోజు బ్రహ్మాచారి సంఘం శ్రీనివాస్ మల్లారపు అరుణ్ కుమార్ గుంపుల స్వామి కిషోర్ సంతోష్ శ్యామ్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు నిధులు విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచండి

**– మందకృష్ణ మాదిగను కోరిన దళిత బంధు నాయకులు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 20 అక్షరం న్యూస్:**

దళిత బంధు అంబేద్కర్ అభయహస్తం నిధులు విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బుధవారం పెద్దపెల్లి జిల్లా మంథని కి వచ్చిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వం కలిసి కోరిన మంథని డివిజన్ దళిత బంధు అధ్యక్షులు ఊట్ల శ్రీను, మంథని నియోజకవర్గ దళిత బంధు కోఆర్డినేటర్ గద్దల శంకర్. గత 20 నెలలుగా దళిత బంధు కొరకు అలాగే అంబేద్కర్ అభయ హస్తం కొరకు పోరాటం చేస్తున్న అంశంపై వివరించడం జరిగింది. అందుకు మందకృష్ణ సానుకూలంగా స్పందించి దీనిపై మూడు నాలుగు రోజులలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ప్రభుత్వం తెలిసేలా చేస్తానని ఆయన తెలిపారని వారు అన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 20/అక్షరం న్యూస్ :-**



దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.నవ భారత నిర్మాత మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ నందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి పిసిసి మెంబర్ దశ్రు నాయక్.ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు. అలాగే గ్రామపంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు.రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు.

ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందున్న కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, నాయకులు దామరకొండ ప్రవీణ్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,భెలియ ,భూలోక్ రెడ్డి,పోకల శ్రీనివాస్,తరాల సుధాకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, ఎండీ రషీద్ ఖాన్,ఎండీ నవాజ్ అహ్మద్,మాజీ ఉప సర్పంచ్ రఫీ,మాజీ వార్డు మెంబర్ బాలు నాయక్,సాంబయ్య,అల్లం నిరంజన్, కనుకుల రాంబాబు,నయీం,తోట అఖిల్,ముజ్జు షేక్, కాట్రేవుల హరికృష్ణ, ఎండీ సమీర్, ఎండీ అలీమ్, కొల్లూరి శ్రీనివాస్,వెలిశాల కమల్,బాల్మోహన్, బాధ్య నాయక్, సుందర్ వెంకన్న,శ్రీను,కళాధర్,సముద్రాల మహేష్,బోడా విక్కి, కాట్రేవుల సతీష్,రాజేష్,పరకాల కుమార్,ఆగే చిన్న వెంకన్న, నూరోద్దీన్,విజేందర్ ఒడ్డి,కార్యకర్తలు,నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదివరాహస్వామి కమిటీకి దరఖాస్తులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 20 అక్షరం న్యూస్:**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివారహ స్వామి యొక్క పునరుద్ధరణ కమిటీ కొరకు దరఖాస్తు చేసుకోవాలని బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్య ర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండోమెంట్ చట్టం ప్రకారం నోటిఫికేషన్ జారీ ఆగస్టు 19 వ తేదీ తర్వాత ఆసక్తి గల వ్యక్తులు కమిటీ సభ్యత్వం కోసం తమ దరఖాస్తులను నిబంధనల లోని ఫారం రెండు ద్వారా నిర్దేశించిన ప్రొఫార్మాలో ఈ నోటీసు తేదీ నుండి 20 రోజుల లోపు హైదరాబాదులోని దేవాదాయ డైరెక్టర్ మరియు సబ్జెక్ట్ ఆలయం యొక్క జాయింట్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్లకు పంపించాలని పేర్కొన్నారు. కాగా గత పాలకవర్గం గడువు పూర్తయి సుమారు 20 నెలలు గడిచిన అనంతరం నోటిఫికేషన్ వచ్చింది. దీనికొరకు గాను ఆశాభహులు ఎదురుచూస్తున్నారు. చైర్మన్ పదవి ఎవరికి వరించునో వేచి చూడాల్సిందే.

# ఆగస్ట్ 22న పనుల జాతర 2025 ప్రారంభం

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జిల్లాలో 18 కోట్ల 43 లక్షల రూపాయల విలువగల 1940 పనులు ప్రతిపాదన**

**మార్చి 2026 నాటికి ఈ పనులు పూర్తి చేయడమే లక్ష్యం**

**పనుల జాతర 2025 పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -20 అక్షరం న్యూస్** ఆగస్టు 22న పనుల జాతర 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్, ఉపాధి హామీ పథకం , పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా చేపట్టబోయే కొత్త పనులను పెద్దపల్లి జిల్లాలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పనుల జాతర 2025 లో రాష్ట్ర వ్యాప్తంగా 2199 కోట్ల రూపాయల అంచనా తో పనులు ప్రతిపాదించడం జరిగిందని అన్నారు.

మన పెద్దపల్లి జిల్లాలో పనుల జాతర 2025 కార్యక్రమం కింద 260 పశువుల పాకలు, 26 గొర్రెల షెడ్లు, 65 కోళ్ల ఫారాలు, 13 పాఠశాల మరుగుదొడ్లు, 130 వర్మీ కంపోస్ట్ గుంతలు, 13 చెక్ డ్యాం,1300 వ్యక్తిగత ఇంకుడు గుంతలు, 65 అజోల సాగు, 2 సెగ్రిగేషన్ షెడ్, 2 ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్, 2 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, 27 అంగన్వాడి భవనాలు, 35 గ్రామపంచాయతీ భవనాలు మొత్తం 1940 పనులను 18 కోట్ల 43 లక్షల 24 వేల రూపాయలతో చేపట్టెందుకు ప్రతిపాదించామని అన్నారు. పనుల జాతర 2025 అభివృద్ధి పనులను మార్చి 2026 లోపు పూర్తి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భార్య పిల్లల బాగోగులు చూడని ఉద్యోగి సస్పెన్షన్

## ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -20 అక్షరం న్యూస్**

తరచుగా గృహ హింసకు పాల్పడుతూ భార్యా పిల్లల బాగోగులు పట్ల శ్రద్ధ వహించని ప్రభుత్వ ఉద్యోగి ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫార్మసిస్టుగా పని చేస్తున్న కె .రవీందర్ భార్యా పిల్లలను పట్టించుకోకుండా వారి పోషణను నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆయన భార్య కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిందని అన్నారు.స్థానిక సఖి కేంద్రం సిబ్బంది భార్యాభర్తల ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రయత్నించగా,

కె .రవీందర్ సహకరించలేదని, గృహహింస నిరోధక చట్టం ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ నోటీసులు జారీ చేసినప్పటికీ రవీందర్ కౌన్సిలింగ్ కు హాజరు కాలేదని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు నివేదిక అందించారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల పరివర్తన నియమావళి ప్రకారం భార్య పిల్లల పోషణను నిర్లక్ష్యం చేస్తున్న ఫార్మాసిస్టు కె రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# కేంద్ర కార్యవర్గ సమావేశానికి బయలుదేరిన టీబీజీకేఎస్ నాయకులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 20 అక్షరం న్యూస్**

హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బుధవారం జరగబోయే టీబీజీకేస్ కేంద్ర కార్యవర్గ సమావేశానికి బయలుదేరిన ఆర్జి3, ఏపీఏ ఏరియా సెంట్రల్ కమిటీ నాయకులు నాగేల్లి సాంబయ్య, పింగిలి సంపత్ రెడ్డి, ఈసంపల్లి రమేష్, మాదరపు కేశవరావు, పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, నడిపెల్లి ప్రదీప్ రావు, ఎం డి షరీఫ్, తిప్పారపు తేజ, ఊరెడ్డి రమేష్.

# కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు





**శేరిలింగంపల్లి ఆగస్టు 20 అక్షరం ప్రతినిధి**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ కార్యాలయం వద్ద 3 ఎకరాలలో సుమారు 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సదుపాయాలతో ప్రజలకు పూర్తి సౌకర్యంగా ఉండేలా నిర్మించ తలపెట్టిన జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సాంకేతిక పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు, తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ గార్ల తో కలిసి పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తాలిమ్ కార్యాలయం వద్ద ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మించనున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపడుతున్నారు అని పేర్కొన్నారు. భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్%-%రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించనున్నారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుత ందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుంది. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నాం అని పేర్కొన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా తయారవుతుంది. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుంది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానిలు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

## ఆడబిడ్డ లకు అండగా అన్ని పథకాలు అమలు -కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-20(అక్షరం న్యూస్)**

అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ పాలన సాగిస్తోందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మహిళ ల అభివృద్ధి ధ్యేయం గా అనేక పథకాలు అమలు చేస్తున్నారని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు.బుధవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో ని రైతు వేదిక లో అధికారుల సమక్షంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. మహిళా సంక్షేమం కోసం సీఎం రేవం త్రెడ్డి కట్టుబడి పని చేస్తున్నారని అన్నారు. అం దులో భాగంగానే ఆడబిడ్డలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే సదుద్దేశ్యంతో పెళ్లి కానుకగా లక్ష రూపాయలను అందజేసి వారికి ఆర్థికంగా తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు అలాగే మహిళలకు వడ్డీలేని రుణాలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు జీవనోపాదుల ద్వారా రుణాలు అందజేస్తుందని తెలిపారు.వివిధ గ్రామాలకు చెందిన 78 మంది మహిళా లకు రూ 78లక్షలు లకు పైగా విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందచేయడం ఆనందంగా ఉందన్నారు. బిఈ కార్యక్రమంలో మండల అధికారులు తహసీల్దార్ సురేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు వైస్ ఛైర్మన్ వెల్ముల రాంరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేతలు యువజన కాంగ్రెస్ నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.







# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 20 పెదపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కెనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

ఈ కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ. రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ మంచిర్యాల్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆగస్టు 21 నుంచి 23 వరకు 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ క్యాంపులు .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -20 అక్షరం న్యూస్**



ఆగస్టు 21 నుంచి 23 వరకు 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, పెద్దపల్లి, రామగుండం పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాలలో ఆగస్టు 21 నుంచి 3 రోజుల పాటు ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు.
ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆధార్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకుని పోషణ్ ట్రాకర్ ఎఫ్.ఆర్.ఎస్ 100 శాతం నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## రేపటి నుంచి వెస్ట్ జోన్ మండల సాయి స్కూల్ గేమ్స్ పోటీలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఈనెల 22 , 23 తేదీలలో రామగుండం పశ్చిమ మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు జడ్పీహెచ్ఎస్ ఎన్టిపిసి జ్యోతి నగర్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి జి మల్లేశం తెలిపారు. 22న బాలికల అండర్ 14 అండర్ 17 విభాగంలో కబడ్డీ కోకో వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడ పోటీలు అలాగే 23న బాలురలు కబడ్డీ కోకో వాలీబాల్ మరియు క్రీడా పోటీలు నిర్వహించబడతాయన్నారు పోటీలలో పాల్గొనే విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు గారితో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ధ్రువీకరణ పత్రము విధిగా తీసుకురావాలనీ తెలిపారు అదనం సమాచారం కోసం జడ్.పి.హెచ్.ఎస్ రామగుండం ఫిజికల్ డైరెక్టర్ ఏ విజయ్ కుమార్. 9849218365 జడ్పీహెచ్ఎస్ ఎన్ టి పి సి ఫిజికల్ డైరెక్టర్ ఎండి జావిద్ మొబైల్ నెంబర్ 917788 51 83 గారిని సంప్రదించాలని మండల విద్యాధికారి జి మల్లేశం తెలిపారు.

## కేసముద్రంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సర్వీస్ పాయింట్ ప్రారంభం

**ముఖ్య అతిథులుగా అల్లం నాగేశ్వర్ రావు,సమ్మిగౌడ్ చిలువేరు**

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 20/అక్షరం న్యూస్ :-**



కేసముద్రం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ భవనం పైన గల మొదటి అంతస్తులో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఆఫీస్ గణంగా ప్రారంభోత్సవం జరిగింది.దీనికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఆర్టిఏ మెంబెర్ రావుల మురళీ,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,అంబటి మహేందర్ రెడ్డి టాటా వరంగల్ బ్రాంచ్ మేనేజర్ కే లక్ష్మణ్ గారు,సీబీఏ వీరేశం,రెడ్డి మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి చందా గోపి,బాలు నాయక్,సుధాకర్, జాఫర్,తుంపిల్ల వెంకన్న, వీరన్న, ఉపేందర్, టాటా ఎస్బిఏ,సత్యం,నగేష్ ,కొండల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ అనంతరం టాటా లైఫ్ ఇన్స్యూరెన్స్ యొక్క ప్రాముఖ్యత గురించే మేనేజర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జీవిత భీమా అనేది తప్పని సరిగా కల్పించాలనే సంకల్పం తో టాటా ఆఫీస్ ప్రారంభించటం చేయడం జరిగినది.అలాగే సీనియర్ లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్లానర్ డాక్టర్ మోహన్ నాయక్,వనిత మాట్లాడుతూ కేసముద్రం మండల ప్రజలు, పట్టణ వాస్తవ్యులు అందరూ కూడా ఈ సర్వీసు పాయింట్ ను ఉపయోగించూకోగలరని తెలియజేశారు.

## లారీ కుటుంబాలకు అండగా ఉన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్‌కు కృతజ్ఞత సభ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గంగానగర్‌లోని సంఘం కార్యాలయంలో కృతజ్ఞత సభ ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ లారీ యజమానుల తరఫున ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యాన్ని కలిసిన సందర్భంగా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
సంఘం అధ్యక్షుడు కందురు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ %“గత పద్దిళ్లుగా టీఆర్ఎస్ పాలనలో లారీ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. రోడ్లపై పడిన మా కుటుంబాలకు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాజ్యోతి చూపించింది. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, మంత్రివర్యులు శ్రీధర్ బాబు లారీ యజమానుల సమస్యలను గుర్తించి, ఆర్ఎఫ్‌సిఎల్ ఎరువుల లోడింగ్‌లో 30 శాతం వాటా రామగుండం లారీ యజమానులకే ఇవ్వాలని యాజమాన్యానికి డిమాండ్ చేశారు. ఈ నిర్ణయంతో దాదాపు 6 వేల లారీ కుటుంబాలు ప్రయోజనం పొందబోతున్నాయి” అని తెలిపారు.
ఈ సందర్భంగా సభలో పాల్గొన్న నాయకులు –యం.డి. ఖాజా మొహినొద్దీన్ (అమ్ము భాయ్), తంగెళ్ల పాండురంగారావు (గౌరవ సలహాదారు), గండ్ర రఘుపతిరావు, కర్రి తరుణ్ కుమార్, యం.డి. అర్షద్, వైద్య శ్రీనివాస్, యం.డి. సలీం పాష, యన్న రాంరెడ్డి, గుడికందుల లచ్చయ్య (సీతయ్య), యం.డి. రాజ్ మహ్మద్, సయ్యద్ కరీం, గండ్ర ఆనందరావు, మాదారపు హరీష్ రావు, పొన్నం శ్యామ్ సుందర్ గౌడ్, చల్లా రాజిరెడ్డి, బొద్దుల శ్రీనివాస్, యం.డి. కరీం, యం.డి. మోహిత్ ఖాన్ (వాజిద్), మేడి శ్రీనివాస్, చెల్పూరి సతీష్, మేకల రవి యాదవ్ తదితరులు మాట్లాడుతూ – లారీ కుటుంబాలకు మద్దతుగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమానికి అధిక సంఖ్యలో సంఘ నాయకులు హాజరయ్యారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న జిల్లాలోని (9) షాపుల లైసెన్సులు రద్దు

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మలు**




**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 20/అక్షరం న్యూస్ :**
–జిల్లాలో యూరియా కొరతను అధిగమించేందుకు వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు.జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రైవేటు డీలర్ల ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ,పోలీస్,రెవెన్యూ, సంబంధిత టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.
జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మురంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని డోర్నకల్ 3, కురవి 2,మరిపెడ 1, చిన్న గూడూరు,1,నెల్లికుదురు1,మహబూబాబాద్1,మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండా లోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇవ్వడం అయిందని వ్యవసాయ శాఖ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా,ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్లలో ఈపాస్ మిషన్లలో, పొందుపరిచి బిల్లుల రూపంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను వారి లైసెన్సులను రద్దు చేస్తామని అలాగే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రవి రాథోడ్.



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 20/అక్షరం న్యూస్ :–జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్ కేసముద్రం,ఇనుగుర్తి మండలాల పరిధిలోని కొరుకొండపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని (పీహెచ్సి ఇనుగుర్తి పరిధి) మరియు ధనసరి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని (పీహెచ్సి కేసముద్రం పరిధి) సందర్శించారు.ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆరోగ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా ప్రస్తుత కాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించాలని, వర్షాభావ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. అవసరమైతే గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతి కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను సమగ్రంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా పర్యవేక్షించాలన్నారు , ఎవరైనా అబార్షన్లు ప్రోత్సహిస్తే అలాంటి వారి సమాచారాన్ని ప్రభుత్వ వైద్యులకు అందించాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని, పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని,అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని, రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని , టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నంబి కిషోర్, డిప్యూటీ డెమో ప్రసాద్, సి హెచ్ ఓ సాజిద్, హెచ్ ఈ ఓ లోక్య, యం ఎల్. హెచ్ పి లు, ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవీయ పురస్కారం అందుకున్న ఏఎస్ గౌడ్‌కు రేవా సత్కారం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి టౌన్షిప్ లోని శాతవాహన రెస్టారెంట్లో బుధవారం ఎన్టిపిసి రామగుండం ఉద్యోగి అరెల్లి సత్యనారాయణ గౌడ్ ఇటీవల స్వతంత్ర దినోత్సవ వేడుకలో మానవీయ పురస్కారం అందుకున్న నేపథ్యంలో ఎంపీటీసీ మాజీ ఉద్యోగుల సంఘం సత్కరించింది. ఎన్టీపీసీ యాజమాన్యం “ మానవీయ పురస్కారం” ప్రకటించిన నేపథ్యం లో ఎన్టీపీసీ రేవా ఆధ్వర్యం లో శాలువాలు కప్పి సత్కరించారు.సత్యనారాయణ గౌడ్ చేసిన కృషిని అభినందించారు. ఎన్టిపిసి రేవా అధ్యక్షుడు ఆకుల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సత్కార సభ లో ప్రధాన కార్యదర్శి ఎస్ ముత్యాలు, సురేందర్ దుర్గం నరసయ్య శ్రీపతిరావు ఎడెల్లి వెంకటేశ్వర్లు కొలిపాక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. తనను సత్కరించిన మాజీ ఉద్యోగులందరికీ సత్యనారాయణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



# పెసరుపప్పు పకోడి..

**తయారీ విధానం**

కావలసిన పదార్థాలు

పెసరుపప్పు : ఒక కప్పు
అల్లం : ఒక అంగుళం ముక్క
పచ్చిమిర్చి : రెండు
ఉల్లిపాయ : ఒకటి
కరివేపాకు : రెండు రెమ్మలు
కొత్తిమీర తరుగు : కొద్దిగా
పసుపు : పావు టీస్పూన్
గరం మసాలా : అర టీస్పూన్
కారం : అర టీస్పూన్
జీలకర్ర : ఒక టీస్పూన్
వాము : పావు టీస్పూన్
ఉప్పు : రుచికి తగినంత
నూనె : వేయించడానికి సరిపడా

తయారీ విధానం

పెసరుపప్పును శుభ్రంగా కడిగి.. ఒక గంటసేపు నానబెట్టాలి. నీళ్లను వంపేసి.. పప్పును మిక్సీజార్‌లోకి తీసుకోవాలి. అందులో అల్లం ముక్క వేసి.. కాస్త బరకగా రుబ్బుకోవాలి. ఓ గిన్నెలో సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కరివేపాకుతోపాటు కొత్తిమీర తరుగు, జీలకర్ర, వాము, ఉప్పు, పసుపు, కారం, గరం మసాలా వేసి బాగా కలపాలి. అందులోనే మిక్సీ పట్టుకున్న పెసరుపప్పును కూడా వేసుకొని మరోసారి బాగా కలపాలి. స్టవ్‌పైన కడాయి పెట్టి.. డీప్‌ఫ్రైకి సరిపడా నూనె పోసుకోవాలి. ఆయిల్ బాగా వేడెక్కిన తర్వాత.. మంటను సిమ్‌లో పెట్టుకొని, పిండిని కొద్దికొద్దిగా తీసుకుంటూ పకోడీలుగా వేసుకోవాలి. కడాయి నిండుగా పకోడీలు వేసుకున్న తర్వాత.. మంటను మీడియం ఫ్లేమ్‌లోకి మార్చుకోవాలి. పకోడీలను గంటెతో కలుపుతూ.. రెండు వైపులా ఎర్రగా, కరకరలాడేలా వేయించుకుని వేరే ప్లేట్‌లోకి తీసుకోవాలి. వర్షం పడుతున్నప్పుడు వీటిని వేడివేడిగా.. గ్రీన్ చట్నీ లేదా టమాటా సాస్‌తో కలిపి తింటే అద్భుతంగా ఉంటాయి.



# కాజూ డ్రెస్డ్ కుకుంబర్ సలాడ్

కావలసిన పదార్థాలు:
కీరదోస: ఒకటి
జీడిపప్పులు: పది
పచ్చిమిరపకాయలు: రెండు లేదా
మిరియాల పొడి: పావు స్పూను
కొత్తిమీర: నాలుగు రెబ్బలు
ఉప్పు: రుచికి సరిపడా

తయారీ విధానం.. జీడిపప్పుల్ని ఒక గిన్నెలో వేసి వేడినీళ్లు పోసి పది నిముషాలు నానబెట్టాలి. ఇంతలో కీరదోసకాయని శుభ్రంగా కడిగి సన్నని ముక్కలుగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. పచ్చిమిరపకాయలను కూడా ముక్కలు చేసుకుని పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు జీడిపప్పు, పచ్చిమిర్చి, ఉప్పు కలిపి మిక్సీలో వేసి మెత్తగా పట్టాలి. తినే ముందు ఈ మిశ్రమాన్ని కీరదోస ముక్కల్లో వేసి బాగా కలపాలి.చివర్లో సన్నగా తరిగిన కొత్తిమీర చల్లితే కాజూ డ్రెస్డ్ కుకుంబర్ సలాడ్ సిద్ధమైనట్టే. ఇక్కడ పచ్చిమిర్చి బదులు మిరియాల పొడిని కూడా వాడుకోవచ్చు. ఆ రుచి కూడా బాగానే ఉంటుంది. ఏది వాడినా ముక్కలకు మిశ్రమాన్ని తినేముందు మాత్రమే కలపాలి. లేకపోతే నీరు నీరుగా అవుతుంది. ఇది గుర్తుంచుకుంటే చాలు!



# తీపి బోండాలు



కావలసిన పదార్థాలు

మినుప పప్పు: ఒక కప్పు, బియ్యం: పావు కప్పు, బెల్లం తురుము: అరకప్పు, యాలకుల పొడి: పావు టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా, వంటసోడా: చిటికెడు.

తయారీ విధానం.. మినుప పప్పు, బియ్యం బాగా కడిగి అయిదు గంటలపాటు నానబెట్టాలి. వీటితోపాటు బెల్లం తరుము కూడా మిక్సీలో వేసి.. నీళ్లు పోయకుండా మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమంలో యాలకుల పొడి, వంటసోడా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక పిండి మిశ్రమంతో చిన్నచిన్న బోండాలు వేసుకుని, దోరగా కాల్చుకుంటే నోరూరించే తీపి బోండాలు సిద్ధం.

# ఆరోగ్యం- మహాభాగ్యం



# శనగపప్పు హల్వా తయారీ విధానం



శనగపప్పు హల్వా తయారీకి కావలసిన పదార్థాలు

శనగపప్పు: ఒక కప్పు, పాలు: రెండున్నర కప్పులు, నెయ్యి: అర కప్పు, చక్కెర: ముప్పావు కప్పు, కోవా: పావు కప్పు, యాలకుల పొడి: ఒక టీస్పూన్, తరిగిన బాదం పప్పు: పావు కప్పు.

శనగపప్పు హల్వా తయారీ విధానం

శనగపప్పును బాగా కడిగి రెండు గంటలపాటు నానబెట్టాలి. స్టవ్‌మీద కుక్కర్ పెట్టి.. నానబెట్టిన శనగపప్పు, పాలు పోసి మూతపెట్టి నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ప్రెషర్ పోయాక శనగపప్పును మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి పావు కప్పు నెయ్యి వేయాలి. వేడయ్యాక శనగపప్పు మిశ్రమం జోడించి సన్నని మంటపై కలుపుతూ వేయించాలి. ప్రతి ఐదు నిమిషాలకు రెండు టీస్పూన్ల నెయ్యి వేస్తూ బాగా వేయించాలి. నెయ్యి పైకి తేలేలా వేగిన మిశ్రమంలో కోవా, చక్కెర, యాలకుల పొడి వేసి దగ్గర పడేవరకు ఉడికించాలి. చివరగా తరిగిన బాదం చిలకరించి దించుకుంటే శనగపప్పు హల్వా సిద్ధం.

# ముల్లంగి పచ్చడి ముల్లంగి

ముల్లంగి పచ్చడి ముల్లంగి: ఒకటి, నూనె: పావు కప్పు, ధనియాలు: ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర: ఒక టీస్పూన్, పోపుగింజలు (ఆవాలు, జీలకర్ర, మినుప పప్పు, శనగ పప్పు): రెండు టీస్పూన్లు, ఎండు మిరపకాయలు: పది, వెల్లుల్లి రెబ్బలు: ఐదు, కరివేపాకు: ఒక రెబ్బ, ఉల్లిగడ్డ: ఒకటి (చిన్నది), పసుపు: ఒక టీస్పూన్, చింతపండు గుజ్జు: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు: తగినంత.

ముల్లంగి పచ్చడి

కావలసిన పదార్థాలు.. ముల్లంగి : ఒకటి, నూనె: పావు కప్పు, ధనియాలు: ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర: ఒక టీస్పూన్, పోపుగింజలు (ఆవాలు, జీలకర్ర, మినుప పప్పు, శనగ పప్పు): రెండు టీస్పూన్లు, ఎండు మిరపకాయలు: పది, వెల్లుల్లి రెబ్బలు: ఐదు, కరివేపాకు: ఒక రెబ్బ, ఉల్లిగడ్డ: ఒకటి (చిన్నది), పసుపు: ఒక టీస్పూన్, చింతపండు గుజ్జు: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు: తగినంత.

తయారీ విధానం..ముందుగా ముల్లంగి తొక్కతీసి చిన్నచిన్న ముక్కలుగా తరగాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి రెండు టేబుల్ స్పూన్ల నూనెవేసి వేడయ్యాక ధనియాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు వేసి రెండు నిమిషాలు సన్నని మంటపై వేయించి తీయాలి. అదే పాన్‌లో మరో టేబుల్ స్పూన్ నూనెవేసి ముల్లంగి ముక్కలు వేసి సన్నని మంటపై వాసనపోయేలా వేగాక.. అర టీస్పూన్ పసుపు వేసి కలిపి దించేయాలి. ముందుగా వేయించుకున్న మిరపకాయల మిశ్రమం, తగినంత ఉప్పు, చింతపండు గుజ్జు మెత్తగా గ్రైండ్ చేశాక.. ముల్లంగి ముక్కలు కూడా వేసి మరోసారి గ్రైండ్ చేయాలి. దీనికి పోపు పెడితే.. ముల్లంగి పచ్చడి సిద్ధం.

# మామిడిపొడి దోస పచ్చడి

కావలసిన పదార్థాలు
దోసకాయలు: మీడియం సైజువి రెండు
మామిడి పొడి: టేబుల్ స్పూను
పచ్చి మిరపకాయలు: నాలుగు
ఆవాలు, మెంతులు: అరటీస్పూను చొప్పున
పచ్చిశనగపప్పు, మినప్పప్పు: స్పూను చొప్పున
నూనె: రెండు టేబుల్ స్పూన్లు
ఇంగువ: కొద్దిగా, కొత్తిమీర: నాలుగు రెబ్బలు
పసుపు: చిటికెడు , ఉప్పు: తగినంత

తయారీ విధానం:



ముందుగా దోసకాయల్ని కడిగి, చెక్కుతీసుకొని, చిన్నచిన్న ముక్కలుగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు బాణట్లో కొంచెం నూనె వేసి అందులో పచ్చిశనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, మెంతులు వేసి వేయించాలి. అందులోనే పచ్చిమిరపకాయలు, ఇంగువ కూడా జోడించి తీసి పక్కకు పెట్టుకోవాలి. కాస్త చల్లారాక వీటిని మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా పట్టి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు మూకుట్లో కొద్దిగా నూనె వేసి కాగాక, దోసకాయ ముక్కలు వేసి మూతబెట్టి కాసేపు మగ్గనివ్వాలి.దోసకాయలతో పాటే కొద్దిగా కొద్దిగా మామిడి కాయ పొడిని కూడా వేసి కాస్త మగ్గనివ్వాలి. తర్వాత ఇందులోనే ఇందాక మిక్సీ పట్టి పెట్టికున్న మిశ్రమంతో పాటు, సన్నగా తరిగిన కొత్తిమీర, ఉప్పు, కొద్దిగా పసుపు కూడా వేసుకుని బాగా కలుపుకొంటే పుల్లపుల్లగా నోరూరించే మామిడిపొడి దోస పచ్చడి రెడీ. ఆవిర్లు కక్కే అన్నంతో నెయ్యికి జోడీగా దీన్ని రుచిచూసేయండి మరి! (ఇందులోని పొడి కోసం.. మామిడి కాయను చెక్కు తీసి సన్నగా తురిమి బాగా ఎండబెట్టాలి. దాన్ని మిక్సీలో వేసి ఒక్క పట్టు పట్టి మళ్లీ ఎండబెట్టుకోవాలి. మరీ మెత్తటి పొడిగా కాకుండా కాస్త బరకగా ఉండేలాగా దీన్ని పట్టుకోవాలి. ఇది చింతపండు బదులుగా పచ్చళ్లు, పులిహోరల్లాంటి వివిధ వంటకాల్లో వాడుకోవచ్చు.)

## సత్తుపల్లి లోని పీవీ నరసింహారావు కాలనీ నందు వాకింగ్ ట్రాక్ మరియు సిమ్మింగ్ పూల్ నిర్మించుట కొరకు మనవి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 20 ఆగస్టు/ అక్షరం న్యూస్ : కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియాలోని పి.వి నరసింహారావు కాలనీ నందు వాకింగ్ ట్రాక్ మరియు స్విమ్మింగ్ పూల్ లను కట్టించాలని,ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మెమొరాండం అందజేయడం జరిగింది అందుకు కొత్తగూడెం ఏరియా జిఎం సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలియజేశారని తెలియజేశారు

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ.. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 20 ఆగష్టు / అక్షరం న్యూస్ : ఉదయం 08.15 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43.00 అడుగులకు చేరుకున్నది . ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక ( మొదటి వార్నింగ్) జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు . వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఎన్నికల్లో పోటీ లేని భారత్ లేబర్ ప్రజా పార్టీ రద్దు ప్రతిపాదన. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**ఎన్నికల్లో పోటీలో లేని రాజకీయ పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/20 ఆగష్టు / అక్షరం న్యూస్ : భారత్ లేబర్ ప్రజా పార్టీ గత ఆరు సంవత్సరాలుగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో గాని, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గాని, ఉప ఎన్నికలలో గాని తమ అభ్యర్థులను పోటీకి నిలబెట్టలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం%-%1951 లోని సెక్షన్ 29%ూ% ప్రకారం ఆ పార్టీ విధివిధానాలు అమలు చేయకపోవడం స్పష్టమైందని కలెక్టర్ వివరించారు.ఆర్టికల్ 324, ప్రజా ప్రాతినిధ్య చట్టం%-%1951 లోని సెక్షన్ 29%ూ% క్రింద ఎన్నికల కమిషన్ తన అధికారాలను వినియోగించుకుంటూ, పై పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించేందుకు ప్రతిపాదన చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రాతినిధ్యం ఏమైనా ఉంటే ఆ పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి ఈ నెల 25వ తేదీ లోగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి అఫిడవిట్ సమర్పించవలసిందిగా సూచించారు. ఈ నెల 29వ తేదీన విచారణ నిర్వహించనున్నందున పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు.ఎలాంటి సమాధానం రాకపోతే, పార్టీ తరపున ఏ అభ్యంతరం లేనట్టుగా పరిగణించి, ఎన్నికల కమిషన్ రద్దు ఉత్తర్వులు జారీ చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.


## గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలి**
- **అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/20 ఆగస్టు / అక్షరం న్యూస్: ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది. కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్పు బయటికి రావద్దని సూచించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ .. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం /20ఆగష్టు / అక్షరం న్యూస్ :భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ, ఈ రోజు రాత్రి 10:05 నిమిషాలకు 48.00 అడుగులకు చేరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. ప్రస్తుతం నదీ ప్రవాహం ద్వారా 11,44,645 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతున్నదని ఆయన తెలిపారు.

ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉధృతి కొనసాగుతుందని పేర్కొన్న కలెక్టర్, ముంపు ముప్పు ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇప్పటికే పునరావాస చర్యలు చేపట్టారని, అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రజల కోసం తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలను ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, పడవ ప్రయాణాలు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు, చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫీలు లేదా వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా యంత్రాంగం ప్రజలకు సులభంగా సహాయం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు క్రింది నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు:

సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం %- 08743-232444
వరదల కంట్రోల్ రూమ్ %- 7981219425
జిల్లా కలెక్టర్ కార్యాలయం, పాల్వంచ %- 08744-241950
ఐటీడీఏ కార్యాలయం, భద్రాచలం %- 7995268352

ప్రజలందరూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లా యంత్రాంగం 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తూ, ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి




చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 20 (అక్షరం న్యూస్ )

అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకులు, రాజనీతిజ్ఞుడు, అతిచిన్న వయసులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తుపై దూర దృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపేలా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న రాజీవ్ గాంధీ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఐటి, కమ్యూనికేషన్, విద్య , ఆర్థిక, పరిశోధన, పంచాయతీ రాజ్, పరిపాలన, ఎన్నికలు ఇలా పలు రంగాల్లో సంస్కరణలకు రాజీవ్ గాంధీ గారు శ్రీకారం చుట్టగా, నాడు ఆయన వేసిన బీజాలే నేడు మహా వృక్షాలుగా మారి ఆ ఫలాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా దేశాన్ని నూతన పథంలో నడిపించేలా రాజీవ్ గాంధీ గారు ముందు చూపుతో తీసుకున్న నిర్ణయాల వల్లనే ఈరోజు మనం అగ్ర దేశాల సరసన నిలబడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి డేవిడ్, చిలుముల స్వప్న, బండారి అఖిల్,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకి ఆన్లైన్ తప్పనిసరి

**-చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి**



చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 20 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలంలోని గ్రామలలోగణేష్ మండపాలను ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత , బందోబస్తు కోసం గణేష్ ఆన్లైన్ నమోదు తప్పనిసరని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబందించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ , మండపాలకు సంబందించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించినది అన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత , బందోబస్త్ ఏర్పాటు చేయడానికి పోలీస్ వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వహకులు గణేష్ విగ్రహాలను వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు , ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటరు లేదా మొబైలు నందు అప్లై చేసుకోవాలన్నారు. అందుకోరకు http://policeportal.tsp olice.gov.in/index .htm అనే సైటు నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్ ను పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని , ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న ,నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

## చొప్పదండి కురుమ యువజన సంఘం అధ్యక్షునిగా జిట్టా కుమార్ ఎన్నిక



చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 20 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణ కురుమ యువజన సంఘం ఎన్నికల్లో సభ్యులందరూ జిట్టా కుమార్ ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎనుకున్నారు.ఉపాధ్యక్షుడిగా గుంటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నిట్టు మునేష్, క్యాషియర్ పెద్ది సంపత్, కార్యదర్శి రాజన్న రాజు సంయుక్త కార్యదర్శి బండారి రాజు, కార్యవర్గ సభ్యులు యముండ్ల జగన్ జిట్ట శ్రీనివాస్ ఎనుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జిట్టా కుమార్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, యువత ఐక్యత, సేవా కార్యక్రమాల విస్తరణ కోసం కృషి చేస్తానని, సమాజానికి ఉపయోగపడే పథకాలు చేపడతానని,అందరి సహకారం, ఆశీస్సులు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘ కుల పెద్దలు, నాయకులు, యువజన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

## దళితబంధు బాధితుల అక్రమ అరెస్ట్





కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 20/అక్షరం న్యూస్:

హుజురాబాద్ నియోజకవర్గం లోని దళిత బంధు రెండవ విడత నిధులు వెంటనే విడుదల చేయాలనీ హుజురాబాద్ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్దా ధర్నా చేయాలనీ దళితబందు సాధన సమితి ఆధ్వర్యంలో బాధితులకు పిలిపించారు. ఈ కార్యక్రమానికి వస్తున్న దళితుల బందు లబ్ధిదారులను అడ్డుకొని ఎక్కడి వాళ్ళను అక్కడే అక్రమ అరెస్ట్ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా దళిత బంధు సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ

మే 25 2025 న గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టారు. కానీ మూడు నెలలు గడుస్తున్న కనీసం 300మందికి కూడా నిధులు మంజూరు చేయడం లేదు ఈ ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తూ దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది అన్నారు.గతంలో హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం కలిపి సుమారు 44మంది క్లస్టర్ ఆఫసర్ లను నియమించి యూనిట్ వెరిఫికేషన్ చేసి ఆన్లైన్ చేశారని, దానిని ఇప్పుడు పరిగణలోకి తీసుకోకుండా మండలానికి ఒక స్పెషల్ ఆఫసర్లను నియమించి యూనిట్ వెరిఫికేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ పడే అవకాశం ఉన్నందున దళితబందు లబ్ధిదారులు ఆందోళనాకు గురవుతున్నారని ప్రభుత్వం కావున వెంటనే స్పందించి యూనిట్ వెరిఫికేషన్ ప్రక్రియ లేకుండ స్పెషల్ ఆఫసార్లు లేకుండా కేవలం ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్ ల ద్వారా డైరెక్ట్ గా ఇ డి వీడి ఆఫిస్ కి వెళ్లే విదంగా కలెక్టర్ ఆదేశాలు అన్నారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో దళితబందు సాధన సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని సుమారు 5000 కుటుంబాలతో ఆందోళన కార్యక్రమలు చేయడానికి వెనకడుగు వేయమని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్ ,మహంకాళి రమేష్, కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, గాజుల కుమార్, ఇనుగాలా బిక్షపతి, ఎల్కపల్లి ఉదయ్ కుమార్, అకినపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో గోదావరిలో 1వ హెచ్చరిక



### అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి ఆదేశాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 20 ఆగస్టు/ అక్షరం న్యూస్: భద్రాచలం గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుతుండడంతో భద్రాచలంలో 1వ హెచ్చరిక అమల్లోకి వచ్చింది. ఉదయం 08.15 గంటలకు నీటి మట్టం 43.00 అడుగులకు చేరి ప్రవాహం 9,32,288 క్యూసెక్కుల వద్ద నమోదయిందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటన విడుదల చేసి జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అధికారులకు ప్రత్యేక ఆదేశాలు

ప్రజల ప్రాణరక్షణలో ఎలాంటి లోటు చోటుచేసుకోకూడదని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు అవసరమైతే వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

అత్యవసర పరిస్థితులలో సహాయక బృందాలు సిద్ధంగా ఉండాలని, గ్రామ స్థాయిలో పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "ప్రతి గ్రామంలో పరిస్థితిని నిమిషానికోసారి పరిశీలించాలి. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదు" అని మంత్రి స్పష్టం చేశారు.

**ప్రజలకు సూచనలు**

వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

నది తీర ప్రాంతాలకు వెళ్లరాదు

వరద నీటిలో వాహన ప్రయాణాలు చేయరాదు

పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా ఉంచాలి

అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలి

అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలి

ప్రభుత్వం మీతోనే ఉంది

"ప్రతి ప్రాణం మాకు అమూల్యం. ప్రజల రక్షణ మా తొలి కర్తవ్యం. ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రభుత్వం మీతో ఉంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## రాజీవ్ గాంధీ జయంతిని మరిచిన కాంగ్రెస్ నాయకులు



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 20(అక్షరం న్యూస్)

నవభారత నిర్మాత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని మర్చిపోయిన ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు గాంధీ గారి వారసులమని చెప్పుకునే నాయకులు రాజీవ్ గాంధీ జయంతిని జరపకపోవడం పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు మేమేఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ రాహుల్ గాంధీ కన్న కలలను నిజం చేస్తామని ప్రచారం చేసిన నాయకులు ఈరోజు రాజీవ్ గాంధీ జయంతిని మర్చిపోవడం విమర్శలకు తావిస్తోంది రాజీవ్ గాంధీ చేసిన సంస్కరణలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన దేశ అభివృద్ధిలో కీలకపాత్ర వహించారని చెప్పుకోవడమే కాదు జయంతిని కూడా జరుపుకోవాలని తెలవదాని పలువురు ముక్కున వేలేసుకుంటున్నా రూ తెలంగాణ రాష్ట్రంలో ఊరు ఊరు వాడ లో రాజీవ్ గాంధీ జయంతిని పండుగల ఘనంగా జరుపుకోవడం విశేషం అయితే ఓదెల మండలంలో దానికి పూర్తిగా వ్యతిరేకంగా కనబడుతుంది ఒక నాయకుడు కూడా రాజీవ్ గాంధీ జయంతి ప్రస్తావన తీసుకురాకపోవడం ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు

## 8వ వేతన కమిటీని కేంద్ర ప్రభుత్వం వెంటనే నియమించాలి..మహేందర్



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 20(అక్షరం న్యూస్) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సమైక్య పిలుపుమేరకుఓదెల మండలంలోనిపోత్కపల్లి. తపాలా కార్యాలయంలో మధ్యాహ్న భోజనం విరామం తర్వాత నిరసన కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎనిమిదో వేతనం కమిటీని కేంద్ర ప్రభుత్వం వెంటనే నియమించాలనిఢిల్లీ ఎన్నికలు సమీపిస్తున్నా తరుణంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8 వ వేతన సంఘాన్ని కేంద్రం ప్రకటించి నేటి వరకు 8వ వేతన కమిటిని నియమించక పోవటం వల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లు తీవ్ర ఆందోళనకు,నిరాశ కు గురోతున్నారని, జనవరి 1-2026 నుండి చెల్లించాల్సి న నూతన వేతనాల కి ఇప్పటివరకు 8 వ వేతన సంఘం చైర్మన్ గాని ,సంఘం సభ్యులని గాని నియమించక పోవటం శోచనీయం తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యు.మహేందర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, సేవలన్నింటిని కేంద్ర ప్రభుత్వ ఉద్యగులు ప్రజలకు త్వరీత గతిన, పార దర్శకముగ అందిస్తున్నప్పటికి ఉద్యాగుల వేతనాల సవరణ విషయం లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం చాలా బాధాకరమని , 8వ వేతన సంఘన్ని కెంద్ర సర్కార్ నియమించి జనవరి 1-2026 నుండి నూతన వేతనాలు అందించాలని,గ్రామీణ తపాలా ఉద్యోగులను 8వ వేతన సంఘంలో చేర్చాలని,పెన్షనర్లకు యధావిధిగా పెన్షన్ అంద చేస్తూ పాత పెన్షన్ ప్రకారం ప్రయోజనాలను అందిచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాలలో తపాలా ఉద్యోగులు.. ఉస్మాన్,ముత్తయ్య,వెంకటేష్,సాయిరాం ,రఘు,రిషిక,రాజకుమార్ సూత్రల రవి తదితరులు పాల్గొన్నారు..ఇట్లుయు మహేందర్రాష్ట్ర ఆధ్యక్షులు అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం తెలంగాణా

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి



కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 20/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని అన్నారు.సైన్స్ ని ప్రోత్సహించి, టెలికాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు.

శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు.

రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా, శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు. ఈ కార్యక్రమలో ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అజ్గర్ పాషా, గొడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గంగారం మహేష్ పెద్ది, శివకుమార్, గొడుగు మానస, మీసా రాజయ్య, భోగం సాయిరాం, తోడేటి కిషన్, బండి మల్లయ్య, మర్రి వీరారెడ్డి, గోరుకుంట్ల స్వామి, బైరెడ్డి కొండారెడ్డి, గడ్డి శ్రీనివాస్, మోతే మహేందర్, మంకు ఐలయ్య, గొట్టే రాజశేఖర్, తాడెం దిలీప్, దంసాని తిరుపతి, రావుల రాజబాబు, దార నరేష్, రేణిగుంట రవీందర్, రావుల మోహన్ రెడ్డి, ఉప్పుల మల్లారెడ్డి, ఉప్పుల శ్రీనివాసరెడ్డి, శాతాల మధు, మారేపల్లి వంశీ, జక్కు కుమారస్వామి, ఆకనపల్లి వెంకటేష్, గుండార కిరణ్, పైడిపల్లి దేవేందర్, దాసరి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అక్రమ రవాణా పై టాస్క్ ఫోర్స్ టీం తనిఖీలు



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 20(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని సరిహద్దు గ్రామమైన గుంపుల మానేటి బ్రిడ్జి సమీపంలో యూరియా బయటి గ్రామాలకు తరలిస్తున్నారని సమాచారంతో సమాచారంతో బయటికి గ్రామాలకు అక్రమ రవాణా అవుతున్నదనే సమాచారంతో టాస్క్ ఫోర్స్ టీం మరియు వ్యవసాయ అధికారి భాస్కర్ వాహనాలను తనిఖీ చేశారు యూరియా బస్తాలను బయట గ్రామాలకు తరలిస్తున్నారని సమాచారం అందడంతో వెంటనే గుంపుల గ్రామంలో రోడ్డుపై వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఏవో భాస్కర్ మాట్లాడుతూ రైతులందరూ ఆందోళన చెందనవసరం లేదని పంటలకు సరిపడా యూరియా సమృద్ధిగా ఉన్నదని అన్నారు కొంతమంది కావాలనే గ్రూపులలో యూరియా కొరతా ఏర్పడిందని పోస్టులు పెడుతున్నారని దాన్ని ఎవరు నమ్మవద్దని అలాంటి పోస్టులు పెట్టి రైతులను ఆందోళన కలిగించే ప్రయత్నం చేసే వారిపై సమాచారం సేకరిస్తున్నామని అలాంటివారిని నమ్మొద్దని ఏవో భాస్కర్ తెలిపారు

## కవ్వంపల్లి రాజేశం పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 20/అక్షరం న్యూస్:

మానకొండూరు శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా కరీంనగర్ జిల్లా కేంద్రం రాజీవ్ చౌక్ లోని వారి నివాసంలో బుధవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, కవ్వంపల్లి రాజేశం పార్తివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల రాజు, శాయంపేట మాజీ సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటు తో రైతు మృతి



కరీంనగర్ /చిగురుమామిడి /ఆగస్టు 20 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో బుధవారం వ్యవసాయ పనులు చేస్తుండగా, పాము కాటుకు గురై రైతు మృతి చెందాడు.చిగురుమామిడి ఎస్సై సాయి కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం సుందరగిరి గ్రామానికి చెందిన మెడబోయిన రమేష్(40) ఉదయం ఎప్పటిలాగే వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లారని,అక్కడ వ్యవసాయ పనులు చేస్తుండగా పాము కాటు వేసిందన్నారు.ఇంటికి తిరిగి వచ్చిన రమేష్ ను కుటుంబసభ్యులు వెంటనే హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారని,ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.ఈ ఘటనపై సమాచారం అందగానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికృష్ణ తెలిపారు.మృతుడికి భార్య రజిత,కూతురు అశ్విత,కుమారుడు శ్రీనాథ్,లు ఉన్నారు.ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో బిజెపి నాయకుల చేరిక



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 20/అక్షరం న్యూస్:

హుజురాబాద్ మండలానికి చెందిన బిజెపి నాయకులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ కేసీఆర్ పాలనే కావాలని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల కోసం చేసిన సంక్షేమ పథకాలే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ ను గెలిపిస్తాయని అన్నారు. త్వరలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచేది బిఆర్ఎస్ పార్టీ నే అని కౌశిక్ రెడ్డి అన్నారు. బిజెపి పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సింగల్ విండో చైర్మన్ జూపాక, అనుమల్ల శ్యాంసుందర్ రెడ్డి, కట్కూరి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కట్కూరి కోమల్ రెడ్డి, అనుమల్ల రాజిరెడ్డి, లను బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శంతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లబ్ధిదారులు అందరివీ ఈ కేవైసీ, చేయించాలి

**జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సరస్వతి**



చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 20 (అక్షరం న్యూస్)

బుధవారం రోజు మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సరస్వతి అంగన్వాడి సెంటర్స్ తనిఖీ చేసి లబ్ధిదారుల ఫేస్ రికగ్నిషన్ క్యాప్చరింగ్ లబ్ధిదారులందరివి చేయాలని తగు సూచనలు సలహాలు అంగన్వాడి టీచర్లకు ఇచ్చినారు.ఇందులో మూడు క్యాటగిరి లు చేయవలసిందిగా తెలిపినారు.ముందుగా ఈ కేవైసీ తదుపరి పేస్ క్యాప్చరింగ్, ఆధార్ ఫేస్ మ్యాచింగ్ ఈ మూడు కేటగిరీలు తప్పనిసరిగా గర్భిణీలు ,బాలింతలు సున్నా నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు అందరి ఫేస్ క్యాప్చరింగ్ చేసుకోవాలని లబ్ధిదారులకు తెలియచేశారు. ఫేస్ క్యాప్చరింగ్ ద్వారా అంగన్వాడి కేంద్రం నుంచి అందుకునే సరుకులు అర్హులు మాత్రమే అందుకునేందుకు ఉపయోగపడుతుందని అర్హులు అందరు సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు.రుక్మాపూర్, చొప్పదండిలోని చొప్పదండి 5 చొప్పదండి 7 వ అంగన్వాడీ కేంద్రాలను సంక్షేమ అధికారితో పాటు గంగాధర సిడిపిఓ కూడా సందర్శించారు.

## మాదక ద్రవ్యాలపై,మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన..ఎస్సై మామిడాల సురేందర్




కరీంనగర్ /చిగురుమామిడి ఆగస్టు 20 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలం లోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ మరియు కాలేజీలో. ఏ హెచ్ టి యు .మానవ అక్రమ రవాణా యూనిట్ ఇన్చార్జ్ ఎస్సై మామిడాల సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు (ఏ హెచ్ టి యు) మానవులను అక్రమంగా తరలించడం గురించి, సెక్సువల్ అరాస్మెంట్ , భిక్షాటన చేయించడం, పిల్లలతో లేబర్ పనులు చేయించడం, అవయవాల దోపిడీ, చైల్డ్ మ్యారేజ్ మరియు సైబర్ నేరాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ ,విద్యార్థులు మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలపక్షపాతి...జస్టిస్ సుదర్శన్ రెడ్డి



న్యూఢిల్లీ,ఆగస్ట్20అక్షరం న్యూస్:
ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు.

జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరించారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

# ఢిల్లీ సిఎంపై దాడి కేసు

**రాజ్‌కోట్‌కుచెందిన వ్యక్తిగా గుర్తింపు**

న్యూఢిల్లీ,ఆగస్ట్20 దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జి భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈసందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు- వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు దిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి దిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఇదిలాఉంటే, దిల్లీ సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం ఉదయం 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత అతడు గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేసినట్లు- ప్రత్యక్ష సాక్షులు మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనను భాజపా సహా విపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

## ఢిల్లీ సిఎంపై అనూహ్య ఘటన

- సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
- సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు
- దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి

న్యూఢిల్లీ,ఆగస్ట్20 ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.



## కోర్టు కేసులు పరిష్కరించి వెంటనే ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి.

**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు**



కరీంనగర్/ హుజూరాబాద్/ ఆగస్టు 20/ అక్షరం న్యూస్:
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సభ్యత్వ అభియాన్ లో భాగంగా హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి, వెంకట్రావుపల్లి, పోతిరెడ్డి పేట, రాంపూర్, చెల్పూర్, హుజురాబాద్, బో ర్నపల్లి, సింగపూర్ మొదలైన గ్రామాలలోని వివిధ పాఠశాలల్లో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలను సందర్శించి వివిధ ఉపాధ్యాయ సమస్యలపై తిరుపతిరావు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయ పదోన్నతులకు సంబంధించిన కోర్టులలో పెండింగ్ లో ఉన్న వివిధ కేసులను యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన 10,000 పిఎస్ హెచ్‌ఎం పోస్టులను డీఈడీ, బీఈడీ ఎస్జీటీలచే భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న5 డిఏ లను విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు ప్రతి నెల మొదటి తారీకున చెల్లించాలని, కేజీబీవీ లలో పనిచేస్తున్న సిబ్బందికి సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, వారికి మినిమం టైమ్ స్కేల్ వేతనాలు చెటల్లించాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తపస్ సంఘంలో సభ్యులుగా చేరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, జిల్లా కార్యదర్శి రాచకొండ పవన్ కుమార్, లక్కాకుల రాంప్రసాద్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెల్లోజు అరుణ్ కుమార్, పైడాకుల సదయ్య, తోడేంగ సంపత్ కుమార్, బి తిరుమల, జి సమ్మిరెడ్డి, వి శ్రీనివాస్ పృథ్వీరాజ్ సింగ్, వెంకటేష్, ఎస్ రాజేందర్, ఎం శ్రీదేవి, యు సంపత్ రాజ్, మారుతి ప్రసాద్, దయాకర్, కే వెంకటేశ్వర్లు ప్రశాంత్ వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఛాంపియన్షిప్ ట్రోఫీ కి హుజురాబాద్ క్రీడాకారుడు భూపతిరాజ్ ఎపింక



కరీంనగర్/హుజురాబాద్/ ఆగస్టు 20/అక్షరం న్యూస్:
తెలంగాణ రాష్ట్రంలో మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులను తయారు చేయడానికి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీలో తూర్పాటి భూపతిరాజ్ భద్రాద్రి బ్రేవ్స్ జట్టుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు సి హెచ్ సంపత్ రావు , కరీంనగర్ జిల్లా సెక్రెటరీ బుర్ర మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ సునీల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, గంద్ర సమ్మిరెడ్డి , రవీందర్, దామోదర్ ,నీరటి రమేష్, సీనియర్ క్రీడాకారులు కేక్కర్ల సారయ్య , మహేష్ ,సతీష్ వర్మ, బాలకృష్ణ, పాల్గొని అభినదించారు. ఇటువంటి నైపుణ్యం కలిగిన క్రీడాకారులను తయారు చేయుటకు హుజురాబాద్ కబడ్డీ సీనియర్ క్రీడాకారులు ఎల్లవేళల కృషిచేటకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## యూరియా కొరత లేదు - అసత్య ప్రచారాలు నమ్మొద్దులి వ్యవసాయ అధికారి భాస్కర్



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 20(అక్షరం న్యూస్) మండల రైతులు ఎలాంటి ఆవేదన గురి కావద్దని పంటలకు సరిపో యూరియా ఉన్నాయని ఎలాంటి అసత్య ప్రచారాలు నమ్మొద్దని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ పేర్కొన్నారు ఈ సందర్భంగాపోత్కాపల్లి లో నీ పాక్స్ కేంద్రం లో యూరియా బస్తాల పంపిణీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలం లో యూరియా కొరత లేదని, అసత్య ప్రచారాలు నమ్మొద్దు అని తెలిపారు. మండలం ఈ వానకాలం సీజన్ కి సుమారుగా 1700 మెట్రిక్ టన్నుల యూరియా (38 వేల యూరియా బస్తాలు సుమారు గా) సరఫరా చేశామని తెలిపారు. ప్రతి రోజు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో యూరియా స్టాక్ వస్తుందని తెలిపారు. ఇంకా మన మండలం కి రావాల్సిన స్టాక్ విడతలవారీగా వస్తుంది అని తెలిపారు. మండలం లో , పోత్కాపల్లి పాక్స్ , మరియు కొలనూర్, గుంపుల, గూడెం, ఓదెల , పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామాల్లోని ప్రైవేటు దుకాణాల్లో యూరియా నిల్వలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. రైతు సోదరులు, అవసర మేరకు యూరియా బస్తాలు తీసుకోవాలని సూచించారు. కొందరు, సామాజిక మాధ్యమాల్లో యూరియా కొరత ఉందని ఆధారాలు లేని పోస్ట్ లు పెట్టీ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారు. అందువలన రైతులు యూరియా దొరకదేమో అని మూడు దఫాల కి సరిపడ యూరియా కొరకు చూస్తున్నారని, అలా యూరియా లేదు అని ఆధారాలు లేని అసత్య ప్రచారాలు చేసే వారి పై అధికారులు దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఈ రోజు పోత్కాపల్లి పాక్స్ లో 1334 బస్తాలు రైతుల అవసరనీమిత్తం అందుబాటు లో ఉంచి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు మూడవ దఫా యూరియా ను నానో యూరియా రూపం లో పిచికారి చేసుకోవాలి అని అన్నారు. మోతాదు కి మించి యూరియా వాడకం వలన చీడ పీడలు పెరిగి ,పంట దిగుబడి తగ్గడం తో పాటు భూ సారం దెబ్బ తిని భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములు అందించ లేమని తెలిపారు.మన మండలం కి కేటాయించిన యూరియా బస్తాలు మండల రైతు సోదరులు మాత్రమే వినియోగించుకోవాలి అని ఈ సందర్భంగా తెలిపారు. బంధువుల కొరకు ఇతర జిల్లాలకు యూరియా బస్తాలు తీసుకువెళ్లే వారిపై దృష్టి పెట్టామని తెలిపారు.

# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్



పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.


## బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు




భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు – 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు-, ఇంటర్వ్యూలు ఎ÷-లాన్ చేస్తున్నట్లు- సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది. ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా ఎ÷-లాన్స్ చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.

## ఆసియా కప్‌పై అనుమానాలొద్దు

- కేంద్రం ఆదేశాల మేరకే బిసిసిఐ వెళుతుంది
- క్రికెటర్ సునీల్ గవాస్కర్



ముంబై,ఆగస్ట్20ఆసియా కప్ కోసం టీమ్ఇండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. పాకిస్థాన్ కూడా ఇప్పటికే జట్టును వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, భారత్ – పాక్ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అనేది ఇప్పటికీ అభిమానులకు అనుమానంగానే ఉంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో క్రికెట్ సంబంధాలను తెంచుకోవాలనే డిమాండ్లు వచ్చాయి. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో పాక్‌తో భారత ఛాంపియన్స్ ఆడలేదు. ఇప్పుడు ఆసియా కప్‌లో ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇందులో ఏ సంశయం వద్దని.. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే దానిని బీసీసీఐ, టీమ్ఇండియా ఫాలో అవుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. ఇలాంటప్పుడు ప్లేయర్లపై ఎవరూ విమర్శలు చేయొద్దని వ్యాఖ్యానించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. దానిని అందరూ అనుసరించాలి. ఇందులో ఆటగాళ్లను విమర్శించకూడదు. బీసీసీఐ మాత్రం ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంది. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ ముందుకు వెళ్లాల్సిఉంటుందని గావస్కర్ స్పష్టంచేశాడు. ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టు- చాలా బాగుంది. లోతైన బ్యాటింగ్‌ను చూస్తే కుడి – ఎడమ కాంబినేషన్‌తో వైవిధ్యంగా ఉంది. ఇక సమతూకంతో ఎంపిక చేసిన బౌలింగ్ యూనిట్ కూడా సూపర్. ఇక శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ ఇవ్వడం మంచి నిర్ణయం. ఇప్పుడు ఉప సారథిగా నియమించడం వెనక పెద్ద ప్రణాళికే ఉంది. భవిష్యత్తులో టీ-20 సారథిగా ఎంపిక చేసే అవకాశం లేకపోలేదని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

# వైస్ కెప్టెన్‌గా శుభమన్‌గిల్

### సంజూ శాంసన్ భవిష్యత్‌పై ప్రభావం

ముంబై,ఆగస్ట్20 టీ-20 ప్రపంచ కప్ సంగ్రామానికి మరో ఆరు నెలలే సమయం. ఆలోగా ఆసియా కప్ బరిలో టీ-మ్ఇండియా జట్టు- ప్రకటన జరిగిపోయింది. కెప్టెన్ సూర్యకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్ వచ్చాడు. ఇప్పుడందరి మదిలో ఓ ప్రశ్న మొదలైంది. వైస్ కెప్టెన్‌గా గిల్ రాక.. సంజుశాంసన్ భవిష్యత్తుకు ఏమైనా సమస్యగా మారనుందా? పంత్ లేని లోటు-ను సంజు పూరిస్తాడా? ఇటీవలే టెస్టు జట్టు సారథిగా




ఎంపికైన శుభ్‌మన్ గిల్ మొదటి సిరీస్‌లోనే అదరగొట్టాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లోనూ అక్షర్ పటేల్‌ను కాదని గిల్‌కే వైస్ కెప్టెన్సీ అప్పగిస్తూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ- నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టెస్టు సారథిగా ఉన్న గిల్.. రాబోయే కాలంలో టీ-20, వన్డేలకూ నాయకత్వం వహించనున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. వన్డే ప్రపంచకప్ 2027తోపాటు- లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్స్ బరిలోకి దిగే జట్టును నడిపించే అవకాశం ఉంది. ఇప్పుడిది ఓపెనర్, సీనియర్ ఆటగాడు సంజుశాంసన్‌కు కొత్త తలనొప్పి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. ఆసియా కప్‌లో రాణించడంతోపాటు- ఇతర సమీకరణాలు కలిసి వస్తేనే 'వరల్డ్' కప్ జట్టులోనూ చోటు- దక్కేది. ఆసియా కప్ కోసం యశస్వి జైస్వాల్‌ను కాదని మరీ అభిషేక్ శర్మకు జోడీగా సంజును మేనేజ్‌మెంట్ తీసుకుంది. వికెట్ కీపర్ జాబితాలో ముందుంటాడు. రిషభ్ పంత్ గాయం కారణంగా టోర్నీకి అందుబాటు-లో లేకపోవడం సంజుకు కలిసొచ్చింది. కానీ, పొట్టికప్‌లో మాత్రం కచ్చితంగా అతడి నుంచి తీవ్ర పోటీ- తప్పదు. పంత్ దూకుడు మనందరికీ తెలిసిందే. ఇప్పటివరకు పొట్టి ఫార్మాట్‌లో పెద్దగా రాణించకపోయినప్పటికీ.. టీ-20 ప్రపంచకప్‌లో మాత్రం తొలుత ప్రాధాన్యం ఇచ్చేది పంత్‌కే. ఎడమ చేతివాటంతోపాటు- గత పొట్టికప్‌లో వన్‌డౌన్‌లో కొన్ని విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పుడు ఆసియాకప్‌లో గిల్ వన్‌డౌన్‌లో ఆడినా.. 2026 టీ-20 కప్‌లో మాత్రం ఓపెనర్‌గానే బరిలోకి దిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అప్పుడు పంత్ మళ్లీ తన వన్‌డౌన్‌కే వస్తాడు. అయితే, ఇలాంటి క్లిష్ట సమయాల్లోనూ సంజుకు మరొక అవకాశం లేకపోలేదు. టీ-20ల్లో అద్భుతమైన రికార్డు ఉన్న సంజుశాంసన్ కొన్నాళ్లపాటు- ఫామ్ లేక ఇబ్బందిపడ్డాడు. గతేడాది చివరి నుంచి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఇప్పుడు కలిసొచ్చింది. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా రెండు సెంచరీలు బాదిన భారత క్రికెటర్‌గానూ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు ఆసియా కప్‌లోనూ ఓపెనర్‌గా రాణిస్తే.. అతడిని పక్కనపెట్టడం మేనేజ్‌మెంట్‌కు సాధ్యపడదు. ఆసియా కప్‌తో పాటు- ఆరు నెలల వ్యవధిలో జరగబోయే టీ-20 సిరీసుల్లో ఏమాత్రం ప్రదర్శన సరిగా లేకపోయినా సంజు భవిష్యత్తు మరోసారి ప్రమాదంలో పడిపోవడం ఖాయం.



## యశస్వి జైలస్వాల్‌కు చోటు దక్కక పోవడం ఆశ్చర్యకరం

### టీమిండియా స్పిన్నర్ అశ్విని రవిచంద్రన్

ముంబై,ఆగస్ట్20(ఆసియా కప్ 2025 కోసం భారత టీ-20 జట్టు-ను ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ- నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ- శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా తీసుకుని జట్టు-లోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు- నుంచి తప్పించింది. ఈ నిర్ణయం పై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు- కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం. అతను తన వ్యక్తిగత రికార్డులను కంటే జట్టు-ను ముందుపెట్టే ఆటగాడు. ఇలాంటి నిర్ణయం వల్ల అతను జట్టు-కు కాకుండా.. తన వ్యక్తిగత విజయాల కోసం ఆడే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది' అంటూ ఆందోళన వ్యక్తం చేశాడు. జైస్వాల్ ప్రదర్శనను గురించి మాట్లాడే సమయంలో -టె-స్టు క్రికెట్‌లో అవకాశం ఇచ్చిన వెంటనే తన ప్రతిభను అందిపుచ్చుకున్నాడు. ఇటీ-వల భారత -టె-స్ట్ బ్యాటర్లలో అతను అత్యంత విజయవంతంగా నిలిచాడు. ఏ ఫార్మాట్‌లో అవకాశం ఇచ్చినా, అతను జట్టు-కు అత్యుత్తమంగా రాణించాడు. ఇంత మంచి ఆటగాడికి జట్టు-లో చోటు- ఇవ్వకపోవడం అర్థం కావడం లేదని అశ్విన్ పేర్కొన్నారు. టీ-20 ఫార్మాట్‌లో జైస్వాల్ 165 స్ట్రయిక్ రేట్‌తో ఆడుతున్నాడని, ఎప్పటికప్పుడు జట్టు-కు ప్రాధాన్యత ఇస్తున్నాడని అశ్విన్ చెప్పాడు. జైస్వాల్ వంటి ఆటగాళ్లు దొరకడం చాలా కష్టమైన విషయం. బంతిని బాదాల్సినప్పుడే కాదు.. కష్టం వచ్చినప్పుడు కూడా శక్తితో ఆడేందుకు ప్రయత్నిస్తాడని.. అలాంటి ఆటగాళ్లను ప్రోత్సహించడం కంటే, ఇలా పక్కన పెట్టడం అసంబద్ధమని అశ్విన్ పేర్కొన్నారు.

ఈ నిర్ణయం వల్ల జైస్వాల్ మళ్లీ తన కెరీర్‌ను మొదటి నుంచి పునరుద్ధరించుకోవాల్సి వచ్చే పరిస్థితి వచ్చిందని అశ్విన్ చెప్పుకొచ్చాడు. గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం ప్రస్తుత టోర్నీ కోసమే కాకుండా.. భవిష్యత్ కెప్టెన్సీని దృష్టిలో పెట్టు-కొని తీసుకున్న నిర్ణయంగా అశ్విన్ చెప్పుకొచ్చాడు. సెలక్టర్లు శుభ్‌మాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా పరిగణించే అవకాశం ఉందని.. బహుశా అన్ని ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా కనిపించొచ్చని.. అయితే, ప్రతి ఫార్మాట్‌లో ఒకే ఒక కెప్టెన్ ఉండాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని అశ్విన్ తెలిపాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609